SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

"విశాఖ ఫ్లోర్ మిల్స్" వారి
ప్రఖ్యాతి చెందిన 'నాగ బ్రాండ్' మైదా, రవ్వ, అట్టా వస్తువులనే ఎల్లప్పుడు వాడండి
విశాఖ ఫ్లోర్ మిల్స్
GRAMS: FLOUR PHONES: OFFICE 249 MILLS 372

ఆంధ్రపత్రిక

ఎక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: exmotor
EXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
ఎక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కురోడ్, విజయవాడ-1

302240

Regd No H. 506. FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 297

విజయవాడ, మంగళవారం 2.2.1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

కేంద్ర స్థాయి ఉద్యోగాలలో రాష్ట్రాలకు కోటా

హిందీ భాషేతరులకు ఇబ్బంది లేకుండా కొత్త ఏర్పాటు ఢిల్లీ సమ్మతి

మద్రాసు, ఫిబ్రవరి 1—

"ఆలిండియా సర్వీసులకు జరిగే పోటీ పరీక్షలకు హిందీని ప్రత్యామ్నాయ భాషగా చేసినప్పుడు, ఈ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి రాష్ట్రాలకు కోటాలను నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందని నేను ఇక్కడి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం చెల్లడించారు.

ఆయన ఇంకా ఈవిధంగా చెప్పారు: "ఈ పోటీ పరీక్షలలో హిందీని ప్రవేశపెట్టే విషయమై ఢిల్లీలో జరిగిన చర్చలలో, హిందీ భాషేతర ప్రజల భయాందోళనలను వ్యక్తం చేయడం జరిగింది. అందువల్ల ఈ భయానికి అస్కారం లేకుండా కోటాపద్ధతిని అవలంబించడానికి కేంద్ర మంత్రులు తమ అంగీకారాన్ని తెలిబుచ్చారు. ఈవిధంగా మద్రాసుకు కోటాను నిశ్చయించినప్పుడు, ఈ రాష్ట్రం నుంచి పోటీపరీక్షలకు కూర్చునే విద్యార్థులు నష్టం పొందుతా రనేందుకు అవకాశం ఏమీ ఉండదు.

"దీనికితోడు, ఈ పరీక్షలకు హిందీ ప్రత్యామ్నాయభాష అయినప్పుడు, సమాధానాలు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాయవచ్చు. వీటిలో ఏ భాషలో వ్రాసినప్పటికీ, జవాబు పత్రాలను దిద్దే ఒక కొత్త విధానాన్ని రూపొందించడానికి కూడ కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. రెండు, అంతకన్నా ఎక్కువ అధికార భాషలుగల కొన్ని యూరపియన్ దేశాలలో అవలంబించిన విధానాలను కేంద్రం పరిశీలిస్తోంది. దీనిని బట్టి మన దేశంలో అనులుచేయడానికి వీలయ్యే విధానాన్ని నిర్ణయించడం జరుగవచ్చు. ఈ విధానాన్ని ఖరారుగా రూపొందించి, అమలు చేయడానికి ముందు, దీనిని పరిశీలించి, తమ తమ అభిప్రాయాలను తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశం ఇస్తారు."

మద్రాస్, మధురై హైకోర్టు న్యాయవాదుల నిరసన

"హిందీని బలవంతంగా రుద్దడం"లో కేంద్ర ప్రభుత్వం తీసికొంటున్న చర్యలకు మద్రాసు హైకోర్టు న్యాయవాదుల సంఘం నిరసన తెలుపుతూ నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఇలా హిందీని బలవంతంగా రుద్దడం దక్షిణాది ప్రజల శ్రేయస్సుకేకాకవారి ఆత్మగౌరవానికి, భాషకు, సంస్కృతికి కూడా భంగం అన్నారు.

ఆందోళన సమయంలో పోలీసుల చర్యలపై విచారణ జరపడానికి ఒక రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలని కోరారు.

ఈ తీర్మానాల కాపీలను ప్రధానికి, ముఖ్యమంత్రికి పంపారు.

మధురై న్యాయవాద సంఘం నేడు మధురైలో విద్యార్థులపై పోలీసుల అత్యాచారాలకు, న్యాయవాదుల, రాజకీయ నాయకుల అరెస్టుకు నిరసన తెలుపుతూ తీర్మానం చేసింది.

హిందీని బలవంతం చేయడాన్నికూడా వీరు ఖండించారు.

నిరవధికంగా వాయిదా : అన్నాదురై విజ్ఞప్తి

హిందీని అధికారభాషగా చేసే విషయాన్ని నిరవధికంగా వాయిదా వేస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని డి. ఎం. కె. నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడు ప్రకటించారు.

హిందీభాషేతర ప్రజలు ఇష్టపడేవరకు అధికారభాషగా హిందీని చేయమని శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీని రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా అమలుచేయాలని ఆయన అన్నారు. ఈ విషయంలో ఈ సవరణతప్ప, పోలీసులు, వాగ్దానాల, వివరణలు, ఏవీ దక్షిణాదిప్రజలకు సంతృప్తి కలిగించవని స్పష్టంచేశారు.

హిందీ భాషకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనపై కలిగిన పరిణామాలను, సంఘటనలను పరిశీలించడానికి న్యాయవిచారణ ఏర్పాటుచేయాలని కూడ ఆయన కోరారు.

ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని విద్యార్థులు

తంజావూర్‌లోని ఒక హైస్కూలు విద్యార్థులు నేడు సర్కస్‌బండలతో పెద్ద పూరేగింపు జరిపి, ముఖ్యమంత్రి పదవికి శ్రీ భక్తవత్సలం రాజీనామా ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేశారు.

పాండిచేరిలోని రెండు కళాశాలల విద్యార్థులు హిందీకి వ్యతిరేకంగా 12 గంటల నిరాహారదీక్ష పూనారు.

డి. ఎం. కె. నాయకులు శ్రీ రాజేంద్రన్, డి.వి. నారాయణస్వామిలపై శిక్షాస్మృతి 506 క్రింద నేరారోపణ పత్రాలను మూడవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుముందు దాఖలు చేశారు. అనంతరం వీరిని జామీనుపై విడుదల చేశారు.

ప్రధాని రాకకుముందు విద్యార్థుల అరెస్టు

నేడు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఎర్నాకులంకు రాకముందు కొద్దినిమిషాలముందు హిందీ వ్యతిరేక ప్రదర్శనలు చేసినందుకు 15 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

వీరు నల్లబాడ్జీలు, నల్లజండాలు ధరించి, లా కాలేజిముందు నిలబడి హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు.

ఈ ప్రదర్శన జరగకుండా చేయాలని పోలీసు అధికారి ప్రయత్నించారు కాని ఫలితం లేకపోయింది.

సి. పి రామస్వామి అయ్యర్ కేంద్రానికి హెచ్చరిక

హిందీభాషేతర ప్రజల అంగీకారం లేకుండా హిందీని అధికారభాషగా చేసేది లేదని ప్రధానమంత్రి నెహ్రూ ఇచ్చిన హామీని నిలబెట్టడం చేయాలని అన్నామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

భారత్‌పై ఆ ఆరోపణ

ఇండో-పాక్ సంబంధాలలో నూతన దృక్పథం అవలంబించడం లేదట

కరాచీ, ఫిబ్రవరి 1—భారత కొత్త నాయకత్వం ఇండో—పాకిస్తాన్ సంబంధాలపై నూతన దృక్పథం అవలంబిస్తున్న సూచన లేవీ తనకు ఇంతవరకు కానరాలేదని ప్రెసిడెంట్ ఆయూబ్‌ఖాన్ నేటి రాత్రి చెప్పారు.

దీనికి మారుగా కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసుకోవడానికి కొత్తగా ప్రయత్నాలు జరగడం తనకు కనపడిందని, ఇటువంటి చర్యలన్నీ కాశ్మీర్ సమస్యలను మరింత క్లిష్టంచేసి, శాంతియుత పరిష్కారానికి అవకాశాలు తగ్గించగలవని ఆయూబ్‌ఖాన్ రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

భారత కొత్త నాయకత్వం పరస్పర ప్రయోజనకరమైన రీతిలో ఉభయ దేశాల మధ్య సరిహద్దుల విషయంలో నూతన దృక్పథం అవలంబించగలదని తాను ఆశించానని, ఇటువంటి సూచన లేవీ ఇంతవరకు కానరాలేదని తెలపడానికి తాను విచారిస్తున్నానని ఆయన అన్నారు.



రిపబ్లిక్ ఉత్సవాల సందర్భంగా న్యూఢిల్లీ వచ్చిన అస్సాం, నీఫా, మణిపూర్, నాగాహిల్స్, త్రిపురా, లే, కార్గిల్, అండమాన్, నికోబార్, లక్కాడీవీపాల మొదలుగాగల 27 గిరిజన ప్రాంతవాసులు, జనవరి 29 న రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను సందర్శించినప్పటి చిత్రం.

రైతుల ఇక్కట్ల పరిశీలనకు సంఘం

ఏర్పాటు చేసినట్టు శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1 : ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలలో చెరువుగట్లు, అంకభూములను సాగు చేసినందుకు జరిమానాలు విధించినందువల్ల రైతులకు కలిగిన ఇక్కట్లను గురించి దర్యాప్తు జరపడానికి అయిదుగురు సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచేసినట్టు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి తిమ్మారెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ తిమ్మారెడ్డి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల తరబడి సాగుకాని ఇటువంటి భూములపై ప్రభుత్వం సమ్మతులు వసూలు చెయరాదన్నది తన అభిప్రాయ మన్నారు.

తాను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్‌వర్క్స్‌మంత్రి శ్రీ మల్లారెడ్డిలకు విజ్ఞప్తిచేశానని, తాను ఏర్పాటు చేసిన సంఘం నివేదిక సమర్పించిన తర్వాత ఈ సమస్య పరిశీలనకు వారు సంసిద్ధత వ్యక్తంచేశారని ఆయన చెప్పారు.

గత 30 సంవత్సరాలనుంచి రాష్ట్రంలో భూముల వర్గీకరణ జరుగనందువల్ల భూముల సర్వే, సెటిల్‌మెంట్ అత్యవసరమని ఆయన చెప్పారు.

కేరళ ఎన్నికలు

కేరళ మధ్యంతర ఎన్నికలను గురించి శ్రీ తిమ్మారెడ్డి ప్రచారం నిమిత్తం పి. సి. సి. కార్యదర్శి శ్రీ ఎమ్‌సిడ్డారెడ్డి నాయకత్వాన పదిమంది కాంగ్రెస్ నాయకులను పంపాలని ఎ. సి. సి. నిశ్చయించినదని తెలిపారు.

"ఇమ్రోజ్యోతి" తమ ప్రాంతాలకు వచ్చినప్పుడు అన్ని గౌరవ లాంఛనాలతో స్వీకరించవలసిందిగా జిల్లా కాంగ్రెస్ కమిటీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు

ఫిబ్రవరి 8 వ తేదీన విజయవాడలో జనవర్‌జ్యోతిని పి. సి. సి. కార్యదర్శి శ్రీ కృష్ణదాస్ స్వీకరిస్తారు.

అభివృద్ధి రృపిలో ఆంధ్రకు అన్యాయం

రాష్ట్రాల మధ్య అసమానత్వం పోవాలని బ్రహ్మానందరెడ్డి విమర్శ

హైదరాబాద్ సేవ్ బ్యాంక్ మండలకార్యాలయ భవన ప్రారంభోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 1 :

భారత జాతీయులోని వివిధ ప్రాంతముల అభ్యుదయములోనున్న అసమానతను తొలగింపవలెనని, జాతీయాభివృద్ధి మండలి సమావేశములలో ఎదే ఎదే మేము పునశ్చరణచేస్తూ వస్తున్నాము కాని జాతీయాభివృద్ధి మండలిలో అట్టి అసమానతలు తొలగించుటకు, తీర్మానములు జరిగినప్పటికీ, యింతవరకూ, అమలు జరుగకపోవడము విచారకరము" అని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నిర్మొహమాటంగా చెప్పారు.

ఇక్కడి సేవ్ బ్యాంక్ హైదరాబాద్ మండల కార్యాలయ భవనం ప్రారంభోత్సవం చేయడానికి ఆయన ఇలా అన్నారు.

"ఈ నాడు సేవ్‌బ్యాంక్ హైదరాబాద్ మండల ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేయడానికి ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆర్థికాభివృద్ధి కుంటుపడి పోతున్నదని ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతం అభ్యుదయానికి శ్రీ వెంకటస్వామి, వారి సహచరుల చేసిన సేవలు, ఈ సంస్థ సాధించిన విజయాలు వ్యాపార రంగములో దీన్ని విజయతీరానికి చేరింది. సంస్థ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రముఖుల పెదలు ఈ ప్రాంత అభివృద్ధికి ఒక పథమేసి ప్రజలకు నిరంతరము చూపగలరని ఆశిస్తున్నాను."

బాంక్ యొక్క అభివృద్ధిని గురించి శ్రీ వెంకటస్వామి వివరించారు. మీరు చేసుకున్న పని రాబోయే రోజులలో జరిపిన సరిపోలనా రంగములోనే గాక వాణిజ్య బాంకింగ్ రంగంలో కూడ ప్రత్యేకీకరణ జరుగవలసి ఉంది. అలా తీర్చడంలో అగడ్తాన్ని అమలు చేయవలసి ఉంది. అంతే మాత్రమే కాకుండా మూడు ఇటి మండలములు పిర్యాటు చేయగలగడం ఘనమైన పథకం. ప్రేమ గూడా జాతీయాభివృద్ధి ముడిలో దేశాభ్యుదయం సాధించబడుతుందని కొరత, వివిధ ప్రాంతాల మధ్య అసమానతలు తొలగవలెనని, అందుకు చర్యలు తీసుకోవలసిన తీర్మానము సమావేశే చేసి ఇవ్వవలసిన తీర్మానములు అమలు కావల్సి ఉన్నాయని తెలుపుతూ ఎంతో విచారిస్తున్నాను. నేను ఇంతకు ముందు ఈ ప్రాంత అభ్యుదయానికి శ్రీ వెంకటస్వామిగారు, వారి సహచరుల చేసిన సేవలను గురించి చెప్పాను. ఈ సంస్థ సాధించిన విజయాలు వ్యాపార రంగములో దీన్ని విజయతీరానికి చేరింది. సంస్థ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రముఖుల పెదలు ఈ ప్రాంత అభివృద్ధికి ఒక పథమేసి ప్రజలకు నిరంతరము చూపగలరని ఆశిస్తున్నాను."

(మిగతా 5 వ పేజీ చూడుడు)

కార్పొరేషన్ సమావేశంనుంచి ప్రతిపక్షాల వాకౌట్

బడ్జెట్‌పై చర్చకు స్థాయీ సంఘం అధ్యక్షుడు జవాబు ఇవ్వనందుకు నిరసన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 1—

స్థాయీ సంఘం అధ్యక్షుడు శ్రీ రామారావుడోకె సమర్పించిన బడ్జెట్ ప్రతిపాదనలపై హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చర్చ ముగిసినపుడు నేడు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ జరిపారు.

డిప్యూటీ మేయర్ శ్రీ వై. వెంకయ్య సర్కిల్ అధ్యక్షత వహించారు.

బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చకు స్థాయీ సంఘం అధ్యక్షుడు, కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ సమాధానం ఇవ్వనిదే సభను వాయిదా వేయడానికి వీలులేదని సీపీఎం, ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామినాయకత్వాన ప్రతిపక్షాలవారు వాకౌట్ జరిపారు.

బడ్జెట్ సమావేశం జరుగుతుండగా స్థాయీ సంఘం అధ్యక్షుడు, కమిషనర్ సమావేశానికి హాజరు కాకపోవడం క్షమార్హం కాదని శ్రీ గోస్వామి అన్నారు.

కమిషనర్ సెలవులో వుంటే డిప్యూటీ కమిషనర్ లేక అదనపు కమిషనర్ వచ్చి సమాధానం చెప్పాలని ఆయన అన్నారు.

సభకు హాజరు కాని వారి సౌకర్యార్థం సభను వాయిదా వేయరాదని ఆయన చెప్పారు.

డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కమిషనర్ సెలవులో వున్నందువల్ల, బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెట్టిన స్థాయీ సంఘం అధ్యక్షుడు ఇవ్వడం సమావేశంలో లేనందువల్ల, మరొక తేదీని నిర్ణయించి,సభ వాయిదా పడవచ్చునని సూచించారు.

శ్రీ గోస్వామి వెంటనే లేచి తరువాత సమావేశం ఫిబ్రవరి 20 వ తేదీన జరగాలని సూచించారు.

ఫిబ్రవరి 9 వ తేదీన జరగాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడు శ్రీ సయ్యద్ రహమత్ అలీ సూచించారు.

దీనిపై వివాదం ఏర్పడగా సమావేశాన్ని ఫిబ్రవరి 9 వ తేదీన జరపాలా ? ఫిబ్రవరి 20 వ తేదీన జరపాలా ? అన్న విషయం నిర్ణయానికి సభ్యులనుంచి వోటింగు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ కోరిన సందర్భంలో అధ్యక్షుడు పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నట్టు ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ జరిపారు.

తర్వాత సమావేశం ఫిబ్రవరి 9 వ తేదీకి వాయిదా పడినట్టు డిప్యూటీ మేయర్ ప్రకటించారు.

నందాతో కాశ్మీర్ హోంమంత్రి చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : కాశ్మీర్ హోంమంత్రి శ్రీ డి. పి. ధర్ నేడు దేశీయాంగ మంత్రి శ్రీ నందాను కలిసికొన్నారు. ఈయన రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని వివరించినట్టు తెలుస్తోంది.

మరికొంతమంది కేంద్ర మంత్రులను కూడా శ్రీ ధర్ కలిసికొన్నారు.

ఒరిస్సా శాసనసభ పార్టీ నాయకత్వ సమస్య

పట్నాయక్, పాణిగ్రహి రాయ్‌ల దీర్ఘ చర్చలు : మిత్రా రాజీనామా సమర్పణ

భువనేశ్వర్, ఫిబ్రవరి 1—

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా తమ పదవికి నాలుగైదు రోజులలో కాంగ్రెసు పదవానికి రాజీనామా సమర్పించగలరనీ ఈ విషయం చర్చించడానికై ఒరిస్సా కాంగ్రెసు శాసన సభ్యులు త్వరలో సమావేశం కాగలదనీ తెలుస్తోంది.

ఒరిస్సా కాంగ్రెసు శాసనసభ పక్షం సమావేశమవగానే అనువైన తేదీ విషయంలో శ్రీ మిత్రా ప్రధాని శాస్త్రినుండి సూచనకై ఎదురు చూస్తున్నారని కాంగ్రెసు వర్గాలవారు అన్నారు.

గతంలో శ్రీ మిత్రా రాజీనామాను ఒరిస్సా శాసనసభ కాంగ్రెసుసక్తం తిరస్కరించిన దృష్ట్యా, ఈ సారి ముఖ్యమంత్రి ఎన్నిక గడ్డు సమస్యగా రూపొందుతుందని, భావిస్తున్నారు. గతంలో విద్యార్థులు రాష్ట్ర శాసనసభపై దాడి జరిపినప్పుడు శ్రీ మిత్రా తాము రాజీనామా ఇస్తానని ప్రధానికి సూచించారు. ఆ వెనువెంటనే కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు కొత్త నాయకుని ఎన్నుకొనవలసిందిగా ఒరిస్సా శాసనసభ కాంగ్రెస్ ఎకానికి సూచించినప్పుడు, వారు శ్రీ మిత్రా రాజీనామాను అంగీకరించలేదు అప్పటినుండి శ్రీ మిత్రా ముఖ్యమంత్రిగానే ఉంటున్నారు

'శ్రీ మిత్రాగానీ, శ్రీ పట్నాయక్‌గాని, వారి అధికార యుత చర్యలవలన స్వలాభం పొందలేదని' కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు అంగీకరించినప్పటికీ, ఒరిస్సా మంత్రివర్గం విషయంలో కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు అనుసరిస్తున్న వైఖరికి ఇక్కడి శాసనసభ కాంగ్రెస్ వరాలు తీవ్ర అసంతృప్తి పొందుతున్నాయి ఒరిస్సా హోంమంత్రి శ్రీ నీలమణి ఫుట్, రెవెన్యూమంత్రి శ్రీ పదాతిత్రిపాఠీలపై వచ్చిన ఆరోపణలు విచారించి, ఈ ఇద్దరూ నిర్దోషులని బీజూరు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ, పార్లమెంటరీబోర్డు ఆ నిర్ణ

(మిగతా 2వ పేజీ చూడుడు)

కొచ్చిన్‌లో రెండవ నౌకా నిర్మాణ కేంద్రం స్థాపన

జపాన్‌తో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

కొచ్చిన్‌లో రెండవ నౌకా నిర్మాణ కేంద్రం నిర్మాణానికి ఉద్దేశించిన ఒప్పందంపై జపాన్‌కు చెందిన నిప్పాన్ యుసెన్ కైషా సంస్థ భారత ప్రభుత్వాల మధ్య నేడు ఢిల్లీలో సంతకాలు జరిగినవి.

పది కోట్ల రూపాయలు ఖర్చు కాగల ఈ పథకం లోని మొదటి రెండు దశలు—అంటే ప్రాజెక్టు స్థలంపై భూమి సర్వే, సివరంగా ప్రాజెక్టు నివేదిక తయారీ ఈ ఒప్పందంలో చేర్చబడినవి.

ఈ ఒప్పందంపై సంతకాలు చేయడానికి ముందు మిట్ సుబిషి సంస్థ డైరెక్టర్ శ్రీ బి. సుట్ సుషిటా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, కొంతకాలం పోయిన తర్వాత ఈ నౌకా నిర్మాణ కేంద్ర నిర్మాణానికి సమగ్రమైన ఒప్పందం జరగగలదని చెప్పారు.

ప్రాజెక్టు నివేదిక వచ్చే సంవత్సరం ఏప్రిల్ నాటికి సిద్ధం కాగలదని ఆయన అన్నారు.

కేరళలో అనుబంధ పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలను గురించి పరిశోధించాలని తమ సంస్థ ఆతురత చెందుతున్నదని ఆయనచెప్పారు.

కేంద్రమంత్రి శ్రీ రాజ్ బహదూర్ మాట్లాడుతూ ప్రాజెక్టు నివేదిక తయారు చేయడానికి 15 లక్షల రూపాయల ఖర్చు కాగలదని, ప్రాజెక్టు నివేదిక సిద్ధం కాగానే సంగతి చేయడం జరుగుతుందని చెప్పారు.

రేవాణా మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ నాగేంద్రసింగ్ భారత ప్రభుత్వం తరఫున శ్రీ సుట్ సుషిటా జపాన్ సంస్థ తరఫున శ్రీ ఒప్పందంపై సంతకాలు చేశారు.

శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 1—కేంద్ర మంత్రి, గుంటూరు మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నేడు సాయంత్రం విమానంలో బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కు వచ్చారు ఆయన రేపు చెన్నయం బయలుదేరి వెళ్లారు.

పి. ఎస్. పి అధ్యక్షునిగా శ్రీగోరే

వారణాసి, ఫిబ్రవరి 1 : ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం శ్రీ ఎస్. జి. గోరేను పార్టీ అధ్యక్షునిగాను, శ్రీ త్రిలోక్ సింగ్‌ను పార్టీ ఉపాధ్యక్షునిగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

నిన్న సోషలిస్టు పార్టీలో విడిపోయిన అసంతరం పి. ఎస్. పి. స్వతంత్ర పార్టీగా తిరిగి ఏర్పాటయినది.

శ్రీ సంత్‌మోహతా పార్టీ కోశాధికారి, ప్రియులు శిలరకుమార్, సురేంద్రదేవ్, సం. ఆర్. దండవతి సహాయ కార్యదర్శులు.

శ్రీ త్రిపుఠాసిన ప్రధాన కార్యదర్శి.

సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ సభకు పశ్చిమ బెంగాల్‌నుంచి వచ్చిన ప్రతినిధులు ఎస్. ఎస్. పి. నుంచి విడిపోరాదని నిశ్చయించారు.

హిందీ వ్యతిరేక ఉద్యమ ఫలితంగా 5 రోజులపాటు :

ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలల మూసివేత

ముఖ్యమంత్రివద్దకు విద్యార్థుల రాయబారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 1

హిందీని అధికార భాషగా చేయడం పట్ల నిరసన తెలుపుతూ, ఇంగ్లీషుతో అధికార భాషగా ఉంచాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు లేవదీసిన ఆందోళన ఫలితంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆవరణలో వున్న కళాశాలలోని తరగతులు నడ్డంటిని నేటి నుంచి అయిదు రోజులపాటు మూసివేశారు.

అయితే అధ్యాపకులు మాత్రం మామూలుగా కళాశాలకు హాజరవుతారు. నేటి ఉదయం ప్రిన్సిపాల్స్, విద్యార్థుల ప్రతినిధులు సమావేశమయ్యారనీ, తమ కోర్కెలను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి వివరించేందుకు 5 గురు సభ్యులతో ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని విద్యార్థులు నిశ్చయించుకున్నట్లు, తమకు ప్రిన్సిపాల్స్ చెప్పారనీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ. ఎన్. నారాయణ తెలిపారు.

తాము ప్రదర్శనలనుగాని, పూరేగింపులనుగాని తలపెట్టమనీ, విశ్వవిద్యాలయ ఆవరణ అంతా ప్రశాంతంగా ఉండగలదనీ విద్యార్థులు హామీ ఇచ్చినట్లు కూడా తెలుస్తోంది.

జైరో, ఫిబ్రవరి 1 : ఇక్కడి కాంగో (లియోపాల్డ్‌విల్లే) రాయబార కార్యాలయాన్ని నిన్నటినుంచి అధికారపూర్వకంగా మూసివేశారు.

వియన్‌తియన్‌లో కర్ఫ్యూ

వియన్‌తియన్, ఫిబ్రవరి 1— లావోస్ సైనికాధికారులలో ఒక వర్గంవారి కుట్ర విఫలమయిన తర్వాత నేటి రాత్రి వియన్‌తియన్‌లో కర్ఫ్యూ విధింపబడింది.

రాత్రి 11 గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు కర్ఫ్యూ అమలులో వుంటుందని లావోస్ సైనికాధికారులు చెప్పారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : ఫిబ్రవరి 2 వ తేదీనుంచి భిలాయ్‌లో జరుగనున్న భారత—రష్యా సహకార వారోత్సవంలో పాల్గొనేందుకు సోవియట్ ఉపప్రధాన మంత్రి శ్రీ అనస్టాస్ ఇక్కడికి వస్తారు.

డీలక్సు కావలెను
శంఖు బ్రాండ్ వాషింగ్ సోడా
ఎల్లప్పుడు 'శంఖు' బ్రాండ్ వాషింగ్ సోడానే వాడండి.
— పూర్తి వివరములకు వ్రాయండి —
శ్రీ వెంకటేశ్వర ట్రేడర్సు,
33, తెన్నూరు హైరోడ్, తిరుచిరాపల్లి 1, (మద్రాసు)
ఇంగ్లీషు తెలుగు పత్రికలు వ్రాయండి
SANGU BRAND WASHING SODA
Paramount

మధురల అరెస్టులు

మధుర, ఫిబ్రవరి 1: ఫిబ్రవరి 1న సంబంధించిన శ్రీ పి. కె. మూర్తి తన దేవర్ (ఎం. ఎల్. ఎ)ను మరి విడుదలని నిన్న సాయంత్రం జిల్లాలోకి తీసుకున్నారు. అమలులో ఉన్న 144వ సెక్షనును ఉల్లంఘించి నిన్న ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించినందుకు వీరి అరెస్టు చేశారు.

అరెస్టయిన వారిలో కొందరు రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు సంబంధించినవారు.

అరెస్టు కాకపూర్వం వారు కలిసి సమిష్టిగా పత్రికలకు చేసిన ఒక ప్రకటనలో జనవరి 25వ తేదీన పోలీసులు చెప్పా చెబకు చేయడానికి ప్రయత్నించిన ఒక విద్యార్థి ప్రదర్శనలో గాయపడిన విద్యార్థులకు సంతాపంగా తిలక్ స్కూల్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే తమ కోర్కెను వారు వెల్లడించారు.

ఒరిస్సా నూతన నాయకత్వం

(1 వ పేజీ తరువాయి)

దూన్ని ఆమోదించలేదని ఒరిస్సా కాంగ్రెసు నాయకుడు శ్రీ గజాపతి మిశ్రా పేర్కొన్నారు. "మా నాయకత్వ విషయంలో బాధ్యత మాకే వదిలి వేయాలి. సరుకు జోక్యం ఇందులో అనవసరం" అని ఆయన ప్రకటించారు.

ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శ్రీ బిశ్వనాథ్ దాస్ ముఖ్యమంత్రిగా నియమింపబడాలని ఒరిస్సా కాంగ్రెసు తిరుగుబాటు దారులు కోరుతున్నారు.

శ్రీ మిశ్రా, ఒరిస్సా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజయకుమార్ పాణి, పేడిపట్టుకు తిరిగివచ్చిన శ్రీ బిజూపట్నాయక్‌ను వారి గృహంలో కలుసుకుని మాట్లాడారు. నిన్న మధ్యాహ్నం శ్రీ పాణి, శ్రీ మిశ్రా గవర్నర్‌ను కలుసుకుని ఒక అరగంటసేపు చర్చలు జరిపారు. శ్రీ బిజూపట్నాయక్‌కూడ గవర్నరును కలుసుకొన్నారు. ఇటీవలే శ్రీ పట్నాయక్ రాష్ట్ర ప్రణాళికా సంఘాధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు. వారి రాజీనామా ఆమోదించబడింది.

రాజీనామా విషయమై చర్చించాలనికి శ్రీ మిశ్రా ఢిల్లీ రావలసిందిగా శ్రీ శాస్త్రి, శ్రీ నందా కోరుతున్నారు. శ్రీ మిశ్రా రాజీనామా ఇవ్వడంపారు గనుకనూ, శ్రీ శాస్త్రి ఆ విషయం పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు కనుకనూ శ్రీ మిశ్రా ఢిల్లీ వెళ్లవలసిన అవసరంలేదని శ్రీ విజయకుమార్ పాణి ట్రంకు కాలు టెలిఫోనులో ప్రధానికి తెలియజేశారు.

నిన్నరాత్రి ప్రొద్దు పొయ్యేవరకు శ్రీయుతులు మిశ్రా, పట్నాయక్, పాణి నీలమణి రవుత్రేల మధ్యను, ఇంకా రాష్ట్రంలోని సీనియర్ కాంగ్రెసు నాయకుల మధ్యను సంభాషణలు జరుగుతూనే ఉన్నాయి.

పి. టి. ఐ. విలేఖరి ఇలా వ్రాస్తున్నారు: ఫిబ్రవరి 11వ తేదీలోగా ఒరిస్సా ముఖ్యమంత్రి పదవికి శ్రీ బిరేన్‌మిశ్రా తమ రాజీనామాను గవర్నరుకు సమర్పించక పోవచ్చునని పి. టి. ఐ. విలేఖరి తెలియ జేస్తున్నారు. శ్రీ బిజూపట్నాయక్ వచ్చిన పిమ్మట మంత్రి వర్గం అనుచరులలోని ముఖ్య నాయకుల మధ్య చర్చలు ప్రారంభమైనాయి.

తమ లేఖకు ప్రధానినుండి ఒకటి రెండు రోజులలో సమాధానం అందవచ్చునని శ్రీ మిశ్రా ఆశిస్తున్నారు. ప్రధాని సమాధానం పిమ్మటనే శ్రీమిశ్రా తమ రాజీనామాను ఒరిస్సా కాంగ్రెసు శాసనసభ వక్షానికి అందజేయగలరు. శాసనసభా పక్షం ఆమోదం పిమ్మట గవర్నర్‌కు తమ రాజీనామాను శ్రీ మిశ్రా అందచేయగలరని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

శ్రీయుతులు మిశ్రా, విజయకుమార్‌పాణి, నీలమణి రవుత్రే సాయంత్రం గవర్నర్‌ను కలుసుకొని చర్చించారనీ, ఆ పిమ్మట శ్రీ పట్నాయక్ గవర్నరును విడిగా కలుసుకొన్నారనీ, అయితే ఈ చర్చలు ఏ విషయంపై జరిగిందీ తెలియటంలేదని పి. టి. ఐ. విలేఖరి కథనం.

రాత్రి పొద్దు పొయ్యేంతవరకు సీనియర్ కాంగ్రెస్ నాయకుల మధ్య చర్చలు జరుగుతూనే ఉన్నాయి.

క్రీడారంగం

లంచ్ సమయానికి 4 వికెట్లు నష్టానికి 142 పరుగులు

ఇండియన్ సాల్టెట్స్ మొదటి ఇన్నింగ్స్ స్కోరు

హైదరాబాద్, ఫిబ్రవరి 1: సెకాయిన్-ఉద్-దౌలా గోల్డ్ కప్పు టోర్నమెంటులో నాలుగోరోజు ఆట మరికాసేపట్లో ప్రారంభమవుతుందనగా ఇండియన్ సాల్టెట్స్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు నష్టానికి 142 పరుగులు చేశారు. విజయ మెమోరియల్ 58 పరుగులతో బాట్ చేస్తున్నాడని అంతకు ముందు ఎ. సి. సి. జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 480 పరుగులు చేసింది.

పాక్ రెండవ ఇన్నింగులో 4 వికెట్లకు 129 పరుగులు

ఆక్లాండ్, న్యూజిలాండ్, ఫిబ్రవరి 1: న్యూజిలాండ్‌తో రెండవ టెస్టు మ్యాచిలో ఈరోజు మూడ రోజు ఆట ఆఖరయ్యేసరికి పాకిస్తాన్ తమ రెండవ ఇన్నింగ్సులో నాలుగు వికెట్లు నష్టానికి 129 పరుగులు చేసింది.

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్‌లో 226 పరుగులు చేయగా, న్యూజిలాండ్ 214 పరుగులకు అంతా అవుటయింది.

బాడ్మింటన్ పురుషుల సింగిల్స్

కేరళపై మైసూరు గెలుపు

ఎర్నాకులం, ఫిబ్రవరి 1: పాల్కాడికి దగ్గరలో వున్న ఇలూరు దగ్గర ఉద్యోగ మండల్ క్లబ్ నిర్వహించిన ఆరవ శేషగిరియా ట్రోఫీ బాడ్మింటన్ టోర్నమెంటు (షటిల్)లో రాత్రి పురుషుల సింగిల్స్‌లో శ్రీ ఎస్. ఆర్. కృష్ణమూర్తి (మైసూరు) శ్రీ మణి కాంత్ నాయర్ (కేరళ స్టేటు ట్రాన్స్పోర్టు)ను ఓడించి శేషగిరియా ట్రోఫీని గెల్చుకున్నారు. స్కోరు 15-7; 15-11.

సీనియర్ల సింగిల్స్‌లో జస్టిస్ షిట్స్ (సీనియర్) జాతీయ ఛాంపియన్ వాడ్‌పుడువాను ఓడించి సీనియర్ల సింగిల్స్ టైటిల్‌ను గెల్చుకున్నారు.

క్రికెట్

త్రివేండ్రం, ఫిబ్రవరి 1: రంజీ ట్రోఫీలో కేరళ మీద మైసూరు పది వికెట్ల తేడాతో గెలవగలిగింది. అంతకుముందు కేరళ 204 పరుగులకు ఔటయిపోయింది.

—:o:—

మదురైలో విద్యార్థుల విడుదల

మదురై, జనవరి 31—కోయంబత్తూరు నుంచి వచ్చినవెంటనే 151 సెక్షన్ కింద నిన్న ఉదయం అరెస్టు చేయబడిన విద్యార్థులంతా తమ ఇళ్ళు విడిచి బయటకు వెళ్ళరాదనే షరతు మీద సబ్‌మేజిస్ట్రేటుచే విడుదల చేయబడ్డారు.

వేదనకు కవితా రూపమిచ్చిన శక్తిశాలి శ్రీ జాషువాకవి

గుంటూరు క్రైస్తవ కళాశాల సన్మాన సభలో ప్రశంసలు

గుంటూరు, జనవరి 31: "నా ప్రతి కావ్యంలోను నా హృదయం వెల్లడి అవుతూనే ఉంది. నేను మనసారా నమ్మిన విషయాన్ని ఎప్పుడూ వ్రాయను" అని శ్రీ జాషువా కవి ఇక్కడ ఆంధ్ర క్రైస్తవ కళాశాల సారస్వత సమితి వారు ఏర్పాటు చేసిన సభలో చెప్పారు. శ్రీ జాషువా రచించిన క్రీస్తు చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ వారు బహుమతి ఇచ్చిన సందర్భంలో ఈ సన్మాన సభ జరిగింది.

ఈ నెల 22న ఎ. సి. కాలేజ్ అసెంబ్లీ భవనంలో ఈ సభ జరిగింది. శ్రీ జమ్మలమడక మాధవరావు శర్మగారు స్వాగత వచనం చెప్పారు.

డాక్టర్. జె. బి. యం. విలియమ్స్ సభకు అధ్యక్షత వహిస్తూ "భోజమహారాజును చూసే కవిత్వం వస్తుందని అంటారు. పూర్వ కవులు రాజుల ముఖాలు చూచి, అందమైన ఆడవాళ్ల ముఖాలు చూచి కవిత్వం వ్రాశారు. శ్రీ జాషువా సామాన్య మానవుడిని చూచి కవిత్వం వ్రాశారు. ఆయన కవితా నికి ప్రాణమూ, ఆత్మా సామాన్య మానవుడే" అన్నారు.

శ్రీ జాషువాను డాక్టరు యం. జి. థామసు సభకు పరిచయం చేశారు. వారికి జరిగిన సన్మానాలనూ, వారు పొందిన బిరుదులనూ సభ్యుల జ్ఞప్తికి తెచ్చారు. "సమాజంలో ఉపేక్షితులైన వారి పక్షాన నాయకుడుగా వ్యవహరించారు. తమ కవిత్వం ద్వారా వారిని ఉద్ధరించడానికి కంకణం కట్టుకున్నారు" అన్నారు. జాషువా కవిత్వంలోని విశేషాలను వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"వీరి కవిత్వం నృదు మధురంగా ఉంటుంది. వీరు ఎన్నుకొనే కవితా వస్తువులు అందరికీ అందుబాటులో ఉంటాయి. వీరు వాటిని నిర్వహించడంలో సౌలభ్యం పాటింప బడుతుంది." "ముదిరి కోయిల కంఠమున నివాసము సేయు కొనరింపు కూతల గుట్టు తెలిసి" అని మొదలయిన సీసపద్యాన్ని వినిపించి, "పిరదాసీ కవి యొక్క కవిత వ్రణాళిక ద్వారా జాషువా కవిగారు తమ కవితా వ్రణాళికను నూహించారా"ని చెబుతూ ముగించారు.

శ్రీ మాదేమన్న నాగేశ్వరరావుగారు కవికీ, కవిత్వానికీ ఉండే సంబంధాన్నీ, నవ్యకవి యొక్క బాధ్యతలనూ వివరించి, జాషువా కవిగారిని గూర్చి తాము వ్రాసిన పద్యాలను గానం చేశారు.

శ్రీ సూర్యనారాయణ "భాను" ప్రసంగిస్తూ "జాషువాగారికి మంచి అనుభవం ఉంది. అందుకు కావలసిన అభివ్యక్తి సామర్థ్యంకూడ ఉంది." అని అన్నారు "సమకాలిక సమాజాన్ని తమ కావ్యంలో చాలా చోట్ల జాషువా కవిగారు సమర్థంగా ఉపయోగించుకున్నా"రని చెబుతూ గబ్బిలంలోనుంచి, ఖండకావ్యంనుంచి కొన్ని పద్యాలు వినిపించారు.

"ఒక్కొక్క పద్యమంబునకు నొక్కొక్క నెత్తురు బొట్టు మేనితో తక్కువనా" శ్రీ జాషువాగారు రచన సాగించారనీ అందువల్లనే ఆయన కవిత్వం కరుణ రస ప్రవాహంగా నడిచిందనీ, ఆయన ముందు శబ్దాలు నవనవలాడుతూ తలలు వంచుకొని నిలబడతాయనీ తమ ప్రసంగాన్ని సమాప్తి చేశారు.

శ్రీ జాషువా కవిగారు నిగూఢమైన భక్తిభావం కలవారు. మొదటి ఖండకావ్యంనుంచి ఇంతవరకూ వచ్చిన అన్ని గ్రంథాలలోనూ ఆరాధనభావం కవిత్వంలో ఒదిగిపోయి, అంతర్వాహినిగా వస్తూనే ఉంది. దాని యొక్క సమగ్ర రూపమూ, స్పష్టరూపమూ ఈ నాటి క్రీస్తు చరిత్ర" అని స్ఫూర్తి శ్రీ భాస్కరరావుగారు అన్నారు. కవిగారి కవిత్వ తత్వాన్ని సమీక్షిస్తూ ఆయన ఇలా అన్నారు: "తాను పడుతున్న వేదననూ, చూస్తూ వున్న వేదననూ కవితలో కరగిపోయగల శక్తిశాలి శ్రీ జాషువా. సాంఘిక దురాచారాల్నీ, బాహ్యాడంబరాలనీ శ్రీ జాషువా ఛీరుడై ఎదురించారు." ప్రకృతి చిత్రణ గురించి ప్రస్తావిస్తూ "వరు స్వర్గ ప్రకృతిని చూచినంతటిలో ముగ్ధుడై వర్ణించేవాడు. టాగూరు మానవ స్వర్గగల ప్రకృతికి మురిసిపోయేవాడు. శ్రీ జాషువా ప్రకృతిని భగవదావిష్కారంగా భావించి సరవశించారు. అన్నింటిలోనూ భగవంతుడిని చూచి ఆనందించడం ఆయన లక్ష్యం" అని అన్నారు.

సారస్వత సమితి అధ్యక్షులు శ్రీ అక్కిరాజు రాధాకృష్ణ మూర్తిగారు శ్రీ జాషువాగారిని సూతాన వస్త్రములతో సత్కరించారు.

సత్కారానికి సంతుష్టి ని తెలియజేస్తూ శ్రీ జాషువా తమ చిన్నవాటి కవితాసుధవాలను కొన్నింటిని ముచ్చటించారు. "నేను కవిత్వం వ్రాయాలనుకుంటున్నాను. నాకు ఏమున్నా చెప్పండి" అని అడిగితే, 'నీ మొహానికి కవిత్వం ఏమిటోయ్' అని నిరసించేవారు. నాకు నేనే స్వయంగా వను చరిత్రమూ, పాండురంగ మాహాత్మ్యమూ మొదలయిన గ్రంథాలు చదువుకుంటూ ఉండేవాడిని వస్తు చూచి 'నేను తెడి పొతున్నానని నా క్రైస్తవ సోదరులు నన్ను తెడి పేసేవారు. అయినా దీక్ష తో నా చదువు నేను కొనసాగించుకున్నాను" అని అన్నారు.

క్రీస్తు చరిత్ర గురించి ప్రస్తావిస్తూ "నాకు ఎంతో కాలంగా ఈ గ్రంథరచ వ్రాయాలని ఉంది. నా ప్రతి కావ్యంలోనూ నా హృదయం వెల్లడి అవుతూనే ఉంటుంది. నేను మనసారా నమ్మిన విషయాన్ని ఎప్పుడూ వ్రాయను ఇదర మిత్రులు ప్రోత్సాహంవల్ల నా చిరకాలవాంఛ యీడేరింది."

"ఇదే వేదిక మీద ఇదివరలో నాకు ఘనమైన సన్మానం జరిగింది. ఇదే వేదికమీద భువన విజయ సభ మొట మొదటి సారిగా పెద్ద యెత్తున జరిగింది. సాహిత్య అకాడమీ బహుమతి సందర్భంగా, మొట్ట మొదటిగా ఇక్కడే సన్మానం జరగడం నాకు చాలా ఆనందంగా ఉంది" అని శ్రీ జాషువా తమఆశీస్సులను అందజేశారు.

శ్రీ టి. రాధాకృష్ణ మూర్తి క్రీస్తు చరిత్రలోని కొన్ని ఘట్టాలను శ్రావ్యంగా గానం చేశారు. విద్యార్థుల పక్షాన శ్రీ ఎస్ రామారావు ధన్యవాదాలు సమర్పించారు.

—:o:—

ఆయుర్వేద ఆస్పత్రికి రేబాల సోదరుల విరాళం

నెల్లూరు, జనవరి 29: బుచ్చిరెడ్డిపాళెం సమితికి చెందిన మోరు గ్రామంలో రేబాల సోదరులు ఆయుర్వేద ఆస్పత్రికిగాను రు. 10 వేలు, రేబాల కోదండరామిరెడ్డి ధర్మనిధినుండి రు. 20 వేల హయర్ సెకెండరీ పాఠశాలకు విరాళముగా వాగా సమర్పించినట బుచిరెడ్డిపాళెం సమితి అధ్యక్షుడు శ్రీ దొడ్డు లక్ష్మీనరసారెడ్డి తెలియజేశారు. (స్వ.వి.)

లలిత కళల ద్వారా సంస్కృతీ పునరుద్ధరణ

ఎం. ఆర్. అప్పారావు సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, జనవరి 31: ఇక్కడ 23 వ తేదీ నుండి శ్రీ స్వామి వివేకానంద విజ్ఞాన మందిరంలో నిర్వహింపబడుతున్న వివేకానంద స్వామి 103వ జయంత్యుత్సవ సందర్భంలో నేటి ఉదయం శ్రీరామకృష్ణ సమితి గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ, గ్రంథాలయంద్వారా సంస్కృతీ ప్రచారం బహు వ్యాప్తంగా జరుగగలదని, భారతీయ సంస్కృతిని లలితకళలద్వారా పునరుద్ధరించటానికి వచ్చే నెల మొదటి వారంలో అఖిల భారత స్థాయిలో ప్రభుత్వం ఆధ్వర్యాన ఒక సంస్కృతీ మహాసభ జరుగగలదని ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారశాఖామాత్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రకటించారు. సంస్కృతీ పునరుద్ధరణ లలితకళలద్వారా సులభ సాధ్యమని తరువాత భారతీయ సంస్కృతినిప్రజలలో తీవ్రంగా ప్రబోధించటానికి మతపరంగా వేదాంత తత్వపరంగాకూడ కృషి అవసరమని శ్రీ అప్పారావుగారు స్పష్టంచేశారు.

చైనా దురాక్రమణను ఎదుర్కొనటానికి అణుబాంబును తయారు చేయనక్కరలేదని, కేవలం సంస్కృతి పరంగా ధైర్యంతో భారత ప్రజలు దురాక్రమణ నెదుర్కొనగలరని తమ విశ్వాసాన్ని శ్రీ అప్పారావుగారు ప్రకటించారు. అణుబాంబులు నిర్మాణం అమితభర్తుతోకూడినదేకాక సంస్కృతి వికాసం, దేశభక్తి, త్యాగశీలం లేకపోతే అణుబాంబు కేవలం నిరర్థకం కాగలదని ఉదాటించారు.

సర్వమత సమన్వయ దృష్టితో రామకృష్ణ మిషనువారు మానవ సేవయే మాధవ సేవయని సమ సేవా కార్యక్రమం చేపట్టారని, అనతికాలంలోనే ఎంతో అభివృద్ధిని సాధించిన శ్రీరామకృష్ణ సమితి సంఘ సేవా కార్యక్రమానికి పూనుకోవాలని ఉద్బోధించారు.

శ్రీ జమదగ్నిశర్మ అమాత్యులకు స్వాగత వచనం సమర్పించారు.

ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎన్. రామారావు విజయవాడలో రామకృష్ణ వివేకానంద బోధనలు ప్రచారంచేసే కేంద్రం లేదనే లోటును శ్రీరామకృష్ణ సమితి తీర్చిందని, ఇదుడు ప్రారంభంకానున్న గ్రంథాలయం అట్టి మహనీయుల బోధనల ప్రచారానికి అత్యంత దోహదం చేయగలదని ఈ గ్రంథాలయంలో ఆధ్యాత్మిక విజ్ఞానం కలిగించే గ్రంథాలు మాత్రమే ఉంచాలని విశిష్టుల చుట్ట చవిచూపించే చౌకబారు సాహిత్య గ్రంథాలను దూరంగా ఉంచవలసిందిగా వెల్లడించారు.

గ్రంథాలయ ప్రముఖ శ్రీ ఇయ్యంకి వెంకటరమణయ్య ప్రసంగిస్తూ ఇదివరలో సేవాలయం ఒక బహుళార్థ సాధక సంస్థ. కేంద్రంగా ఉండేదని, అ సౌకర్యాన్ని ఈ కాలంలో గ్రంథాలయం అధిగమించిందని శిబిరాలు వైపున ఈ నిశిత ప్రచారంలో తమ గత మయిన సాహిత్యం మానవ వికాస ప్రచార సాధనంగా బహుళ ప్రయోజనం సాధించగలదనే నమ్మకంతో గ్రంథ పారాయణమున ప్రవేశించి అమూల్యమైన జ్ఞాన సంపదను బహిర్గతం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉదయం ధ్యానాంతరం శ్రీ తిరుపతి బాలసుబ్రహ్మణ్యం బృందం వారి నాదస్వర గానంతో ప్రభాతసేవ జరిగింది. శ్రీ బాపిరాజు వందన సమర్పణ చేశారు.

—:o:—

దొడ్డ కౌసల్యమ్మ స్త్రీల కళాశాలకు శంకుస్థాపన

నెల్లూరు, జనవరి 29: దొడ్డ కౌసల్యమ్మ స్త్రీల కళాశాలకు శంకుస్థాపన ఫిబ్రవరి 7వ తేదీన జరుగుతుందని శ్రీ దొడ్డ సుబ్బారెడ్డి గారు తెలియజేశారు. కేంద్ర మంత్రి, గనులమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ ఉత్సవానికి హాజరు కాగలరని తెలుస్తోంది. స్వ.వి.

గిరిజనులకు భూమి హక్కులు

గిరిజనాభ్యుదయ సంఘం ఆధ్వర్యాన

కొత్తవలస, జనవరి 31: ఆంధ్ర శ్రామిక ధర్మరాజ్యసభ (గిరిజనాభ్యుదయ సంఘం) వారి ఆధ్వర్యమున కొండజాతి వార్షిక మహాసభ విశాఖజిల్లా పెదేరులో ఈ నెల 22న సమావేశమైనది. ఈ సభకు సర్వోదయ నాయకులు శ్రీ ఉమ్మెత్తల శేషరావుగారు అధ్యక్షత వహించారు. సుమారు 500 మంది గిరిజనులు వలు ప్రాంతాలనుండి హాజరైనారు. గిరిజనులలో ఈ సంఘ పక్షమున నడుపబడుచున్న 90 పాఠశాలల ఉపాధ్యాయులున్ను, విద్యార్థులు ఉన్నారు. సభ ప్రార్థనతోను సూత్ర యజ్ఞంతో ప్రారంభమైనది. సాంఘిక డెవలప్‌మెంటు ఆఫీసర్ ప్రభుత్వము గిరిజన సంక్షేమమునకై ఇంతవరకు చేపట్టి, ఇకముందు చేయు సంకల్పించినట్టి విషయములనుగూర్చి ముచ్చటించారు.

ఈ సభవారు చేసిన తీర్మానాలలో ఏజన్సీ ప్రాంతంలోని అన్ని మూతాలను ప్రభుత్వము స్వాధీనపరచుకొని, సర్వేచేయించి, వారికి భూములయందు హక్కులను సిద్ధీకరించి ఇస్తు వనూలుకు రివిన్యూ ఉద్యోగులనుగాని, ఏజంట్లనుగాని, నియమించవలసినదిగా ప్రభుత్వమును కోరారు. అటవీ శాఖవారు రిజర్వులను పెంచే నిమిత్తము నోటీసులు ఇయ్యక భూములను స్వాధీనము చేసుకొనుచుండుటవలన రైతులు కష్టములకు గురి అగుచున్నారు. కాగా భూములనుండి తొలగించేముందు వారితో సంప్రదించి, ఈ సభ ప్రతినిధులతోనున్ను సమాలోచనలు జరుపవలెనని ప్రభుత్వమును కోరారు. ఈ సంస్థ పక్షమున నడపబడుచున్న 90 పాఠశాలలో 104 గురు ఉపాధ్యాయులు కలరు. వారికి నెలకు రు 35 లు తక్కువ కాకుండా వేతనము ఇచ్చునట్లు సహాయము చేయవలయునని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అడవిజాతుల సర్వతోముఖాభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలు విపులీకరించుటకు, ఒక నివేదికను సిద్ధపరచి ప్రభుత్వమునకు సమర్పించే నిమిత్తము ఈ దిగువ సభ్యులతో ఒక ఉపసంఘమును ఏర్పాటు చేశారు. (1) కందర్లు వెంకటరామేశ్వరపంతులు (చోడవరం) (2 కంశా మిత్రులు (వసభం) 3) శ్రీ ఎస్. పాత్రోగారు (బెంబిపూరు) గార్లు. గిరిజన బాలబాలికలు జాతీయ గీతమును పాడారు.

కంశాలమ్మల వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ ప్రభాకర్‌జీ, మంత్రి శ్రీమతి సదాలక్ష్మి, శ్రీ పుసులూరి కోదండరామయ్య, భారతీయ ఆదిమజాతి సేవక సంఘ కార్యాలయ కార్యదర్శి శ్రీ చింతపల్లిగారు సందేశాలను పంపారు.

—:o:—

అధికార భాషగా సంస్కృతం

విజయవాడ, జనవరి 31: విజయవాడలో శ్రీరామకృష్ణ సమితివారు 23 1 65 నుండి నిర్వహిస్తున్న శ్రీ వివేకానంద 103వ జయంతి ఉత్సవాలను పరిసమాప్తం చేస్తూ ఈ ఉదయం శ్రీ వివేకానంద విజ్ఞాన మందిరంలో బాలబాలు శ్రీరామకృష్ణ మిషన్ ప్రజా అధ్యక్షులు శ్రీ పి. పి. స్వామి సంబంధాలందజేసినారు. శ్రీ రేవతీ రోహిణి విశిష్టద్వారా సంఘ సభ్యులు ఎక్కువ అయి ఉండేకాని నిజజీవితంలో దాని నిజాన్ని శక్తి నిజాని, తలోపనంకాని, కలగంపలేకపోయినవని విమర్శించారు. 1900 సంవత్సరంలో దేశంలో 5 శాతం విద్యావంతులూ నూ తరే ఉన్నవని, నేడు అది సుమారు 50 శాతానికి పెరిగిన నిదానంలో ప్రజలకు సరియైన మార్గం సూచించలేకపోయారు. అన్ని భాషలకు మాతృభాష అని పేరు సంస్కృతి అంటే మాతృభాషలోని భావనిధులను ఉన్న వన్నీ అందరికీ అర్థమయ్యేటట్లు చేయటం అని జస్టిస్ చెప్పారు. సి. శేషవతరంగారి తెలుగులో తర్జుమా చేశారు.

మార్కెట్ ధరలు

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 1:

వెండి కిలోగ్రాం	రు. 276.00
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. 2.80
స్థానిక (దినపు) వెండి (12 కి. గ్రా.)	రు. 269.00
చిల్లర ధర	రు. 2.70

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

100 కిలోగ్రాములు రెకి	రు. 227.00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాం

బోల్డు నుపిగార్ కోడైపలి	రు 94.00

అముదం

(100 కిలోగ్రాం)

శుద్ధపరచ	రు 210.00

కొబ్బరినూనె

క్రిడ్ యం. ఎస్.	రు. 58.00
ఆర్డినరీ	రు. 57.00
రాజా	రు. 57-00

వేరుశనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా	రు. 35 50

హైదరాబాద్, ఫిబ్రవరి 1: ఈ రోజు అమావాస్య అయినందున మార్కెట్ మూసివేశారు.

కోటి రూపాయల దొంగ వ్యాపారం

మద్రాసు, జనవరి 31: పిల్లుబాక్సు శాఖలోని గూఢచారి విభాగంవారు నిన్న మద్రాసునగరంలోని వివిధ ప్రాంతాలలో ఆకస్మికంగా దాడిజరిపి కోటి రూపాయల వేరక గువ వాణిజ్యాన్ని వెలడించే పద్దులను కాలను స్వాధీనం చేసుకున్నారు.

తమిళనాడు జిల్లాలోని వేరువరిశోధక విభాగం అధికారులు 50 మంది ఈ దాడిలో సహకరించారు. వీరు వాణిజ్యనిలయాలు, నివాస గృహాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, గిడంగులపై దాడి చేశారు.

ఒకచోట గాజుకూజాలలో దాచిన దొంగ గడియారాలు కనుపడినవని ఒక ప్రతినిధి చెప్పారు.

ఒక వరకుని ఎలు సోదా చేసుండగా దాని ఖరీదున్న పరుపుకింద పిడిపున్నటు ఇంకిరికి అనుమానంవచ్చి సరుపు తీసగింపగా పదిపున కేలు దొరికినవి.

ప్రూరులు మనకెవో గొవా పెయింటు లోపించారని అంతేగాక పరిమాణ వివిధ నేట వేధాలు చెప్పగలటం గమనించ ప్రకటించారు.

హిందీ అధికార భాషకనుటం విషయమై ఒక శేలి ప్రకటనగా హిందీనిటు తిప్పకేమీ ఇబ్బందేదని అంటువారేంలో బహు సంఖ్యాకుల హిందీని నేర్చినవారేనని సహచరం కేరళలో సతుకొడనిని, దేశంలో బహు సంఖ్యాకుల హిందీ రాదని పుష్ప ప్రకటించారు. రాష్ట్ర భాష రాష్ట్ర అని దేశంలోని అన్ని భాషలకు మాతృభాష అని మన సంస్కృతి అంటా మాతృభాషలోని భావనిధులను ఉన్న వన్నీ అందరికీ అర్థమయ్యేటట్లు చేయటం అధికార భాషకనుటం అని జస్టిస్ చెప్పారు. శ్రీ శేషవతరంగారి తెలుగులో తర్జుమా చేశారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ॥ 7: మ॥ 1-50: సా॥ 7: ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8: మ॥ 1-30: సా॥ 6: రా॥ 9.

బుధవారం: ఫిబ్రవరి 3:

హైదరాబాద్-ఎ

405.4 మీ

ఉ. 6.30 సుప్రభాతం 6.40 అం. వా. 6.45 భక్తిరంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 సంకీర్తనం 7.30 వేణువు 7.45 క్లారినెట్ 8.15 లలితసంగీతం 8.30 ఎ. మృణాళిని.

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు(ఉర్దూ) 12.15 బి వలె 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.30 వేణువు 1.40 హిం. వా. 2.00 వాతావరణ సూచన 2.10 ఉ. వా. 2.20 ఆలీ అక్బర్ ఖాన్.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రసుతాంశం 6.20 బి వలె 7.15 బి వలె 7.30 చిత్ర కదంబం 8.00 'బంధీహీనులు' (నాటిక) 8.30 క్లారినెట్ 9.15 ఉ. వా. 9.45 పురందరదాసు కృతులు 10.15 క్లారినెట్ 10.35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

కిడిఎ

(265.5 మీ)

విశాఖపట్నం

322.6 మీ

సా. 6.00 నుండి రా. 9.30 వరకు.

89.42 మీ

ఉ. 6.30 ఎ వలె 8.00 ఎ వలె 9.00 ప్రసార సమాప్తి.

మ. 11.45 కె. ఆర్ సుబ్రహ్మణ్యం 12.30 ఎ వలె 1.30 వేణువు 1.40 ఎ వలె 2.01 కె. ఆర్. సుబ్రహ్మణ్యం.

సా. 6.00 ఎ వలె 6.20 గ్రామసుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 ఎ వలె 8.30 వేణువు 8.55 ఎ వలె 9.15 చెప్పుకోతగ్గ వార్తల 9.30 ఎ వలె 9.45 ఎ. మృణాళిని 10.30 ఎ వలె. 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 చతురంగము 7.30 జి. కె. సుబ్రహ్మణ్యం 8.15 లలితసంగీతం 8.30 హైదరాబాద్ వలె.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజము 1.30 లలిత సంగీతం 1.40 హిం. వా.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రసుతాంశం 6.20 గ్రామసుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 సరస వినోదిని 7.45 ప్రసంగం 8.00 నాటిక 8.30 ఫిల్మ్ సంగీతం 8.45 వాద్యబృందము 9.45 లలితసంగీతం 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6.45 మంగళగానం 6.50 నేటి కార్యక్రమ వివరణ 6.55 అరబ్ వాక్కు 7.00 తుదిస్పాదక్‌గిల్ 7.15 త. వా. 8.00 మధురగీతం.

మ. 12.30 మాధ్యమిక పాఠశాలలకు 1.00 వేణుగానం 1.30 గాన మంజరి 2.00 త. వా. 2.10 ఉన్నత పాఠశాలలకు

సా. 5.30 వీణ 6.05 ప్రాంతీయ సెయిదిగల్ 6.15 సెయిది కురిప్పుగల్ 6.20 గ్రామసులకు 7.15 త. వా. 7.30 ప్రసంగం 7.45 నాటిక 8.00 పురందరదాసు కృతులు: 9.00 గాత్రసంగీతం 9.30 ఇళైక్కోలం 9.45 నాదస్వరం 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3, 60.98 మీటర్లు)

ఉ. 6.40 అం. వా. 6.45 ఎ వలె 7.15 వాద్యగోష్ఠి

ఆహార విషయంలో స్వయం పోషకత్వం

దేశం సాధిస్తేనేగాని ఆర్థిక చిక్కులు తొలగవు

కేరళ ఎన్నికల ప్రచారంలో శ్రీ శాస్త్రి ప్రసంగం

(త్రివేండం, ఫిబ్రవరి 1)

ఆహారం విషయంలో దేశం ఇంచుమించుగా స్వయం పోషకత్వాన్ని సాధిస్తేనేతప్ప, ఆర్థిక పరిస్థితి బాగుపడదని ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న ఇక్కడ చెప్పారు.

స్వయంపోషకత్వాన్ని సాధించడంకోసమే ప్రభుత్వం నాల్గవప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి ఎక్కువ ప్రాముఖ్యాన్నిస్తోందని ఆయన అన్నారు.

ప్రధాని ఇక్కడ ఒక బహిరంగ సభలో ఉపన్యసించారు. ఆయన తన ప్రసంగంలో వ్యవసాయానికి పూర్తిగా వేరుగా ఒక ప్రణాళికను తయారు చేయాలని, ఆ ప్రణాళిక సమన్వయంగా ఉండాలని తాను సూచించినట్లు వెల్లడించారు.

ఇదే సమయంలోనే ప్రాథమిక, వినిమయ ఎగుమతుల పరిశ్రమల అభివృద్ధి కూడా జరగాలి.

వ్యవసాయ రంగంలోనూ, పారిశ్రామిక రంగంలోనూ ఉత్పత్తి పెంచినట్లయితేనే ధరలు తగ్గి, ప్రజాసరళ తీవ్రత జరుగుతుందని శ్రీ శాస్త్రి అన్నారు.

పారిశ్రామికాభివృద్ధిని గురించి ప్రసంగిస్తూ, దేశంలో ఇప్పటికే మూడు ఉక్కు ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయని, నాలుగవది బొకారోలో నెలకొల్పబడబోతోందని, అయితే ఇంకా దీనిని పక్కన నెలకొల్పాలో నిర్ణయించలేదని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

భారీ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలు, ఎలక్ట్రికల్ ఫ్యాక్టరీలు, ఎరువుల ఫ్యాక్టరీలు కూడా ప్రారంభింపబడినాయి.

వ్యవసాయ రంగంలో కూడా అభివృద్ధిని సాధించడం జరిగింది. అయితే గత రెండేళ్ళలోనూ ప్రకృతి వ్యతిరేకత మూలాన పంటలు దెబ్బతిన్నాయి. అందువల్ల విదేశాల నుండి గోధుమ, బియ్యం దిగుమతి చేసుకోవలసి వచ్చిందని ఆయన అన్నారు.

వ్యవసాయాభివృద్ధికోసం రైతులకు మంచి విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల, బుణాల సౌకర్యాలు ఇవ్వాలని ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని, జిల్లా, గ్రామాల స్థాయిలోనే సరిగా అమలు పరచడం అవసరం.

రాబోయే కాలంలో వ్యవసాయ రంగంలో పరిస్థితులు మేలుగా ఉంటాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

ప్రస్తుతం దేశంలో అవసరాలకు ఎగుమతులు చేయడానికి దేశంలోని ధనం, దిగుమతి చేసుకొన్న ధనంతో నిల్వలు తయారు చేయాలని ప్రతిపాదించబడింది. అమెరికా నుండి ఇటీవల ఆహార ధాన్యాలు రావడానికి, అక్కడి రేవు కార్మికుల సమ్మె కొంత ప్రతిబంధకమయింది. అయితే ఈ ఆటంకం త్వరలో తొలిపోవచ్చని శ్రీ శాస్త్రి అన్నారు.

తర్వాత శ్రీ శాస్త్రి కేరళలోని ఆహార పరిస్థితిని ప్రస్తావించి రాష్ట్రంలో పరిస్థితులు ప్రస్తుతం కొంత మెరుగుగా ఉన్నాయన్నారు.

విస్తృతి నుండి పట్టణ ప్రాంతాలలో సమానంగా, పల్లె ప్రాంతాలలో కూడా విద్యుత్ కోటా రోజుకు పదిహేడు అరు గంటల పెంచడం జరిగింది.

సంవత్సరానికి కేరళలో 10 లక్షల టన్నులు బియ్యం తక్కువ పడుతోంది. కాబట్టి వ్యవసాయోత్పత్తిని పెంచాలి. ఇటీవల కేరళలో వర్షబీమా ప్రణాళిక అమలు సంస్థ బ్యాంకు కేరళలో వ్యవసాయోత్పత్తి 30 శాతం పెంచవచ్చని చెప్పింది. కొత్త ప్రణాళిక వల్ల రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తిని పెంచ వచ్చునే అంశాన్ని శ్రీ శాస్త్రి స్పష్టపరిచారు.

మధ్యప్రదేశ్‌కు కిట్టూ నాయకత్వం

పెక్కుమంది సమక్ష

భోపాల్, జనవరి 31 : సమ్మిళిత కాంగ్రెస్ లెజిస్లేచరీపార్టీ సభ్యులు శనివారం మంచి నేడాలో సంయుక్త ప్రకటన చేస్తూ మాజీ ముఖ్యమంత్రి నాథ్‌జీ పైలజగాన్ కిట్టూను తరువాత పార్టీ నాయకునిగా ఎన్నుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్‌కు ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ ఎన్. ఎం. ఎన్. సింహారెడ్డి సిఫారసు చేశారు.

ఇప్పటికే ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు కిట్టూ పేరును సమర్థించారు. కిట్టూ ఎన్నికకు ఆమోదం తెలపడానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడినట్లు మీకు తెలుపుతున్నాను అని శ్రీ సింహారెడ్డి పేర్కొన్నారు.

భూమిని గ్రామీణ కార్మికులకు పంచడం కోసం కాంగ్రెస్‌తో ప్రజలు అర్థంచేసుకోలేని, కిట్టూ పరిపాలనలో దీర్ఘకాలం పాటు పనిచేసిన వారు అని చెప్పారు.

డాక్టర్ కిట్టూ అంటే గొప్ప మార్పు వచ్చి అని, అయన విద్యావంతుడు కాకపోతే తాను పేర్కొంటారు. ప్రజలకు భేదాలు మాత్రం లేవని, అయితే పార్టీ నాయకులుగా ఎన్నుకోవాలని నిర్ణయించినట్లు కిట్టూ ప్రకటించారు. ఇప్పుడు పార్టీ నాయకుడిగా ఎన్నుకోబడిన కిట్టూ ప్రకటించారు. ఆయన ఆ సభలో పేర్కొన్నారు.

వ్యాధి పీడితులైన బాలలకు చికిత్స

కేంద్ర మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ ఉద్బోధ

పాట్నా, జనవరి 31: భారతీయ ఆయుర్వేదులలో కాల్ ప్రేషంట్ శాఖలకు వచ్చేవారిలో నూటికి 50 మంది బాలలేనని కేంద్ర ఆరోగ్య మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ నేడిక్కడ చెప్పారు.

దేశంలో మృతుల సంఖ్యలో నూటికి 50 మంది 15 సంవత్సరాల వయస్సు లోపున వారేనని కూడా ఆమె అన్నారు.

"పెడియాట్రిక్స్" భారతీయ అకాడమీ రెండవ జాతీయ సభకు డాక్టర్ సుశీలా నయ్యర్ ప్రారంభోత్సవం చేశారు.

వ్యాధి పీడితులైన బాలల పట్ల శ్రద్ధ వహించడానికి ప్రత్యేక శాఖల్లో కల్పించవలసిన అవసరత గుర్తించబడినప్పటికీ, ఈ రంగంలో ఇంకా కృషి చాల జరగవలసి ఉన్నదని డాక్టర్ నయ్యర్ అన్నారు.

మూడు రోజుల పాటు జరిగే ఈ సభలకు దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి సుమారు 300 మంది ప్రతినిధులు హాజరైనారు.

సింహళం, ఇండోనీషియా, థాయిలాండ్, బర్మా, అఫ్ఘనిస్థాన్, సీరియా పూర్, స్విట్జర్‌లాండ్ కెనడా, అమెరికా దేశాల ప్రతినిధులు కూడా హాజరయినారు.

గోరీ నుంచి శ్రీ శవం ఉద్ధరణ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జనవరి 31 : ఇదివరకే ఏలూరులోని ప్రభుత్వ హరిజన బాలికా వసతి గృహంలో పనిచేస్తూ గత సెప్టెంబరు 26వ తేదీన మరణించిన మేరీ ఎలిజ్ (బ్రిగ్ అనునామె శవాన్ని గత 19వ తేదీన, తాలూకా మేజిస్ట్రేటు శ్రీ టి. ఎస్. ఆర్. వి. ప్రసాదరావుగారి సమక్షంలో ఆమె గోరీ నుండి బయటకు తీసి, జీర్ణాశయ భాగములు, పరిశోధన నిమిత్తం పై అధికారులకు పంపారు.

ఈ విధంగా జరగవలసినది అభ్యర్థిస్తూ ఆమె సోదరి కాంతమ్మ, ఏలూరు 2వ తరగతి డిప్లియల్ మేజిస్ట్రేటు శ్రీ నర్సారు ప్రసాద్‌గారి వద్ద దాఖలు చేసిన పిర్యాదులో ఈ క్రింది విషయాలు ఉహరించింది :

మరిపోయిన మేరీ ఎలిజ్ క్షయవ్యాధి నా సోదరి. 1960 సంవత్సరం నా కొలాటి అమెరికా రాబర్ట్ విల్సన్ అనుమతితో వివాహం జరిగింది. వివాహమైన 2 సంవత్సరాల వరకు ఇద్దరూ అనుకూలంగానే ఉండేవారు. తరువాతను సోదరి ఏలూరులోని ప్రభుత్వ హరిజన బాలికా వసతి గృహం మేట్రనుగా పని చేస్తోంది. ఆమె భర్త కూడా ఆ వసతి గృహంలోనే వేరే గదిలో ఉంటూండేవారు. అతను ఏలూరు జిల్లా మునసబు కోర్టులో కాపీస్టుగా పని చేస్తున్నాడు. వసతి గృహంలో నా సోదరి తనతో బాటు ఒక వసతి గృహ బాలికను ఉంచుకునేది. ఆమె భర్త ఈ బాలికతో సంబంధం మొదలు పెట్టి తరికి ఆ బాలికను వసతి గృహం నుండి పంపివేయ వలసి వచ్చింది. అప్పటి నుండి అతను నా సోదరిని కొడ్తూ బాధిస్తూ ఉండేవాడు. ఇంతలో అతడిని ఏలూరు నుండి నరసాపురం బదిలీ చేశారు. అతను అలా వెళ్ళక పోవడం ఏలూరులో ఒక కాఫీ హోటలు ప్రారంభించాడు. ఆ కాఫీ హోటలు తగలబడి పోవడంతో పెద్ద నష్టం సంభవించింది. ఆ నష్టముతో తాంత స్వాయుర్యలేందుకు తనకు పైన నిష్ఠవలసిందిగా నా సోదరిని అడిగాడు. ఆమె ఖర్చుకు. గత సెప్టెంబరు 24వ తేదీ నా సోదరి ఒక స్నేహితురాలి, తనకు కొన్ని నగలు కొని పెట్టమని పంపించింది. ఆ నగలు తనకు సమ్మతంగా, నాకు పైకం పంపించేస్తుంది అనేసి రాబర్ట్ అడిగాడు.

ఆ మరుసటి సంధ్యాకాలం 2—30 గంటలకు నా సోదరి అస్పష్టంగా చదివి పోయింది. ఈ పరిస్థితులలో నా సోదరి శవాన్ని బయటకు తీసి, పరీక్షించి జేబులను పరిశీలించి చూడవలసిందిగా కోరుతున్నాను."

అతివాదుల ఎన్నికల ప్రచార ప్రారంభం

కోల్కతా, ఫిబ్రవరి 1 : అతివాద కమ్యూనిస్టు పక్ష ఎన్నికల ప్రచారాన్ని నిన్నరాత్రి జరిగిన ఒక బహిరంగసభలో శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ప్రారంభించారు.

కేరళలో ప్రతిపక్షాల జట్టుసంఘటన నిన్నటి వరకు కుదిరినట్లయితే కమ్యూనిస్టులు తమ తరఫున అయన ఆ సభలో నిలుస్తుంది.



ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ఇటీవల, బెంగుళూరు కాన్సర్ ఆస్పత్రిలో కోబాల్ట్ యూనిట్‌ను ప్రారంభోత్సవం చేశారు

రాష్ట్ర శాసన సభలో యు.డి.ఎఫ్ సభ్యులు

త్వరలో కాంగ్రెస్‌లో చేరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31 : శ్రీ కె. వి. నారాయణరెడ్డి నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీలోని సంయుక్త ప్రజాస్వామ్య ఫ్రంట్ సభ్యులు త్వరలో కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో చేరనున్నారు.

యు. డి. ఎఫ్. సభ్యులలో కొందరికి కాంగ్రెస్‌లో పూర్తి సభ్యత్వం ఇచ్చి, మరి కొందరిని సహసభ్యులుగా చేర్చుకుంటారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో సభ్యత్వం కోసం యు. డి. ఎఫ్. కొంతకాలంక్రితం దరఖాస్తు చేసింది.

15 మంది మాజీ యు. డి. ఎఫ్. సభ్యులు కాంగ్రెస్‌పార్టీలో పూర్తిసభ్యులుగాను, 18 మందిని సహసభ్యులుగాను అంగీకరిస్తూ కాంగ్రెస్ అధ్యక్షునినుంచి నేడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి వర్తమానం చేరింది.

సహసభ్యులను పూర్తిసభ్యులుగా చేర్చుకొనే విషయం తర్వాత పరిశీలిస్తారు.

పూర్తిసభ్యులు : శ్రీయుతులు కె. వి. నారాయణరెడ్డి (యు. డి. ఎఫ్. నాయకులు), ఎం. రామమోహనరావు, జి. సర్వారెడ్డి, జి. ఎస్. కుమ్మరిశివారెడ్డి, పి. లక్ష్మణరావు, పి. శేషయ్యచెట్టి, టి. గోపాలరాజు, ఇ. బలరామిరెడ్డి, జి. పైదయ్య, కె. రుక్మారెడ్డి, బి. హరిబాబుపురెడ్డి, బందారు నాగభూషణరావు (విరంతా ఎం. ఎల్. ఏలు), శ్రీ కె. వి. రఘునాథరెడ్డి (ఎం.పి.), శ్రీ జి. పి. సుధాకర్ (ఎం. ఎల్.సి).

సహసభ్యులు : శ్రీయుతులు సి. బాలరెడ్డి, సామ్యరరావు, జె. లక్ష్మీపతిసారెడ్డి, హరి నారాయణ, ఎం. రామరెడ్డి, సి. చెన్నకేశవ నాయుడు, పెచ్. సీతారామరెడ్డి, జి. పి. పీతాంబరరావు, కొల్లా అప్పలనాయుడు, జి. విశ్వనాథరెడ్డి, పి. ఎర్రయ్యరెడ్డి, కె. కేశవులు, లక్ష్మీనరసింహ సన్యాసిరావు, సి. కుశశేఖరరెడ్డి, మల్లారెడ్డి, నీలకంఠం, సి. నారాయణరెడ్డి, సి. వాసుదేవరెడ్డి (ఎం. ఎల్.ఏలు)

ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో వీరంతా అధికారపక్షంవారి స్థానాలలో కూర్చుంటారు. 301 మంది సభ్యత్వంకల అసెంబ్లీలో కాంగ్రెస్‌బలం ఇప్పుడు 209 కెరిగింది.

కొచ్చిన్‌లో నౌకా నిర్మాణ కేంద్రం

వచ్చే ప్రణాళిక కాలంలోపుగా పూర్తి

త్రివేంద్రం, జనవరి 31 : కొచ్చిన్‌లో నౌకా నిర్మాణ కేంద్రాన్ని ప్రారంభించడానికి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని ప్రధాని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఈ నిర్ణయం తీసుకోవడంతో జరిగిన ఆలస్యానికి ఆయన తన విచారాన్ని వ్యక్తపరుస్తూ, వచ్చే పంచవర్ష ప్రణాళిక లోపల ఈ పథకం పూర్తవుతుందని, ఆయన తన ఆశాభావాన్ని ప్రకటించారు.

కొచ్చిన్‌లో నెలకొల్పబడనున్న నౌకా తుద్ధి కర్మాగారంవల్ల సెట్రో—కెయిల్ పరిశ్రమల స్థానిక అవసరాలను గురించిచూడగ అయన మాట్లాడారు.

కేరళలో ఈ పరిశ్రమల నెలకొల్పుటకు యితే ప్రజలకు పెక్కుమంది ఉద్యోగావకాశాలు వస్తుతాయని, అయన అన్నారు.

కేరళ కోస్తా ప్రాంతాలలో సముద్రం కోసుకొని పోవడాన్ని అరికట్టడానికి కావలసినంత ధనం నాల్గవ ప్రణాళికలో కేటాయించబడుతుందని అయన వెల్లడించారు.

తమ ధనం నిర్వహణలో కొన్నిలక్ష్యాలు రాజకీయాలను, ముఖ్యతత్వాన్ని తారతమ్యాలనని, శ్రీ శాస్త్రి అన్నారు.

కార్పొరేషన్‌ల విధి నిర్వహణలో మహాతత్వాలు, రాజకీయాలు రారాదని, శ్రీ శాస్త్రి నిన్న తమను తిరువేంద్రం కార్పొరేషన్ ఇచ్చిన విందులో నిర్వహించిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

పార్టీ ప్రాతిపదికమీద ఎన్నికలు జరిగి నప్పుడే కార్పొరేషన్‌లలోకి సభ్యులు ప్రవేశించిన తర్వాతనే వారు ప్రజాసేవకులుగా పనిచేయాలి.

సంయుక్త సోషలిస్టు పార్టీ సమాప్తం

పి.యస్.పి. విడిగా ఏర్పడాలని నిర్ణయం

సంయుక్తపక్ష కార్యక్రమాలు లోపభూయిష్టమని కామత్ ప్రభృతుల విమర్శ

వారణాసి, ఫిబ్రవరి 1 :

ఏడు నెలల క్రిందట ప్రజాసోషలిస్టు సోషలిస్టు—పార్టీల సంలీనంతో ఏర్పడిన "సంయుక్త సోషలిస్టుపార్టీ" నుండి "ప్రజా సోషలిస్టువర్గం" వేరుపోయి ప్రత్యేకంగా తమ పార్టీని ఏర్పరచుకొన్నట్లుగా నిన్న ప్రకటించారు.

ప్రజా సోషలిస్టు వర్గం సభ్యులు విశేషంగా హాజరయిన ఒక సమావేశంలో యిదివరకటి తమ పార్టీని అన్ని స్థాయిలలోనూ పునరుద్ధరించాలని తీర్మానం చేశారు. ఈ సమావేశానికి శ్రీ ఎన్. ఎన్. ద్వివేదీ అధ్యక్షత వహించారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ తాత్కాలిక సంఘంలోని 14 మంది ప్రజా సోషలిస్టు వర్గ సభ్యులలోనూ 12 మంది, ప్రజా సోషలిస్టు—సోషలిస్టుపార్టీల సంలీనం పిచ్చిన్న మైనట్లు, ప్రకటించగానే ఈ వర్గం సమావేశమై తీర్మానాన్ని ఆమోదించారు. అఖిలభారత సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రతినిధుల సమావేశంలో ఈ పీఠికను తిరస్కరించారు.

ప్రజా సోషలిస్టుపార్టీ విడిగా ఏర్పడ వలసిన నిర్ణయం జరిగిన సమావేశం తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా శ్రీ ప్రేమ్‌భాసిన్‌ను ఎన్నుకున్నారు. తాత్కాలిక అధ్యక్షుడిని ఎన్నుకొనేందుకు కార్యవర్గం రేపు సమావేశమవుతుంది.

సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రతినిధుల సభలో ఈ "పరిణామ" గురించి ప్రకటించిన శ్రీ పెచ్. వి. కామత్ ఇదివరకటి "సంలీనం" తాత్కాలికమని ప్రకటించారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు, కేరళకు చెందిన శ్రీ శివచంద్రశేఖరన్ మీటుకు ఈ ప్రకటనపై సంతకం చేయలేదు. పిరిడ్డరూ, పి. ఎస్. పి. వర్గానికి చెందినవారు.

సంయుక్త సోషలిస్టుపార్టీలోనుండి అసమర్థం విడిపోయినట్లు కామత్ ప్రకటించిన వెంటనే, ఈ పార్టీ ఒక తీర్మానం చేస్తూ రెండు పార్టీల కలయిక విచ్ఛిన్నపై పోవటమన్నగానీ, ప్రజా సోషలిస్టుపార్టీ సహకారం ఉపసంహరణనుగాని గుర్తించడం లేదని ప్రకటించారు.

శ్రీ కామత్ చెప్పినట్లుగా గత జూన్‌లో జరిగిన సంలీనం తాత్కాలికం కాబట్టి, అది శాశ్వతమని, ఈ సంలీనం రెండు పార్టీలు చర్చించి నిర్ణయించినదేనని తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రజా సోషలిస్టుపార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేంభాసిన్ సారథ్యం క్రింద జరిగిన పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ, సంయుక్త సోషలిస్టుపార్టీ సభలు బాజరబడానికి వచ్చిన దాదాపు 800 మంది ప్రజాసోషలిస్టు ప్రతినిధులలోను 600 మంది కిపైగా ఈ పీఠికను సమర్థించారని అన్నారు.

శ్రీ ఎన్. ఎన్. ద్వివేది అధ్యక్షత వహించిన ఈ సభలో పాల్గొన్న వందలాది ప్రజా సోషలిస్టు ప్రతినిధులు ఈ పీఠికను సమర్థించారు. ఒక తాత్కాలిక సంఘాన్ని నియమించారు. ఈ తాత్కాలిక సంఘం రేపు ఉదయం సమావేశమై పార్టీ తాత్కాలిక అధ్యక్షుడిని ఎన్నుకొంటుంది.

తమ కొత్త పార్టీకి "అప్పటిలాగే" విరాలు ఇవ్వవలసిందని ఒక సభ్యుడు కోరినప్పుడు వెంటనే 1001 లు, వందలు అయినాయి.

ఒక పూలదండను వేలం వేయగా దీపాల్ లోని దాల్మియానగర్ ముర్గాల్ సంఘ ఉపాధ్యక్షుడు దీనిని రు. 1200 లకు కొన్నాడు. పార్టీ నిధులకు విరాళమిచ్చిన ఒక ఉంగరాన్ని వేలం వేయగా దానిని రు 200 లకు కొన్నారు.

రెండు పార్టీలు సంలీనం కాకపూనికి ముందు ప్రజా సోషలిస్టుపార్టీకి పార్లమెంటులో నాయకుడుగానూ, సంలీనం తరువాత సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకునుగా ఉన్న శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ ఒక ప్రకటన చేస్తూ పార్లమెంటులోని తమ పార్టీ కేంద్ర నిధికి నెలకు రు. 500లు విరాళం ఇవ్వగలమని తెలియజేశారు.

సంలీనానికి ముందు ప్రజా సోషలిస్టు పార్టీకి ఉన్న కెందాను, ఎన్నికల గుర్తునే తిరిగి తాము ఉంచుకోవాలని ఈ సమావేశంలో తీర్మానించారు.

తమ పార్టీ అఖిలభారత మహాసభ నాలుగైదు నెలల్లో జరుగుతుందని శ్రీ కామత్ ప్రకటించారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు ఎన్. ఎన్. ద్వివేదీ, ముకుట్ బిహారీలాల్, రామత్‌నాథ్ పాండే, ప్రేమ్‌భాసిన్, ఎస్. జి. గోరే, దన్వన్‌సింగ్, సంజీ మెహతా, చంద్రప్రతాప్‌తివారీ మొదలయిన వారు ప్రసంగించారు. వారు తమ ప్రసంగంలో ఈ సిద్ధిత్త తప్పనిసరిగా జరిగిన బాధాకరమైన సంఘటన అని పేర్కొన్నారు. కనీసం పార్టీ సభ్యులైనవారిని, శ్రీ లోహియాచే సంయుక్త సోషలిస్టు పార్టీకి చెందిన నిర్ణయాలు చేయబడుతుండటంవలన తాము ఇట్టి చర్యకు పాల్పడవలసి వచ్చిందని ప్రకటించారు.

దేశంలో సామ్యవాద సిద్ధాంతానికి పాటుపడేది ప్రజా సోషలిస్టుపార్టీ ఒక్కటేనని చెబుతూ, వారు సోషలిస్టుపార్టీ చర్యలు అతివాద కమ్యూనిస్టుల్ల కనుగుణంగా ఉన్నాయని, దేశ ముఖ్య సమస్యలపై వారికి దృష్టి లేదని, తమ వర్గం సంయుక్త సోషలిస్టు పార్టీలో ఉండి ఉంటే తామూ ఈ స్థితికి దిగజారే వారమని ప్రకటించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ తీర్మానం

రెండు పార్టీల సంలీనం విచ్ఛిన్నమైనట్లు శ్రీ కామత్ ప్రకటించగానే, సంయుక్త సోషలిస్టు పార్టీ ఒక తీర్మానం ఆమోదిస్తూ ఈ విచ్ఛిత్తిని గుర్తించమనికాని, పార్టీనుండి ప్రజా సోషలిస్టువర్గం చీలిపోవటాన్నిగాని గుర్తించటానికిగాని నిరాకరించింది.

శ్రీకామత్ చెప్పినట్లుగా ఈ కలయిక తాత్కాలికం గాదనీ, ఇది సంపూర్ణమనీ, తిరుగు లేనిదనీ తీర్మానంలో పేర్కొన్నారు. రెండు వర్గాలు సుదీర్ఘంగా చర్చించిన పిమ్మటనే ఈ కలయిక జరిగిందని ఈ తీర్మానంలో పేర్కొంటారు.

ఎన్నికల సంఘం సంయుక్త సోషలిస్టుపార్టీ ఎన్నికల గుర్తుగా "గుడిసెను" ఆమోదించింది. ఇప్పటికు ప్రజా సోషలిస్టు పార్టీ ఎన్నికల గుర్తుగా గుడిసె ఉండేది. ఇప్పుడు ఆ గుర్తుని సంయుక్త సోషలిస్టుపార్టీ గుర్తుగ ఎన్నికల సంఘం గుర్తించేతే ప్రజా సోషలిస్టు పార్టీ ఎనికే లేదనే విషయం స్పష్టమైంది అని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీశివోపి, పథక కార్యదర్శి శ్రీ రాజ్ నారాయన్, శ్రీ కామత్ ప్రకటనకు వివరం వెలిబుచ్చుతూ పి. ఎస్. పి. వర్గం వారు తమ చర్యలు పునరి పునర్విమర్శించుకొని తిరిగి తమ పార్టీలో లీనమవగలరనే ఆశాభావం వెలిబుచ్చారు.

కేరళ ఎన్నికలు

పార్టీ ఎన్నికల కార్యక్రమంపై కేరళ విభాగం వారు ఆమోదించిన తీర్మానాన్ని మూడు గంటలు చర్చించిన పిమ్మట సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదించింది. కేరళ ప్రజలకు ఈ సమావేశం శుభాకాంక్షలు పంపుతూ, ఈ ఎన్నికల మూలంగా కేరళ ప్రజలు అవినీతి పరమైన కాంగ్రెసు పాలననుండి విముక్తి చెందగలరని, ఈ పరి వారికి స్వతంత్రమైన సుపాలన లభించగలదని ఆశాభావం వ్యక్తంచేశారు.

ఎన్నికల పిమ్మట జరుగవలసిన కార్యక్రమాన్ని సిద్ధంచేయవలసిందిగా కేరళ విభాగాన్ని జాతీయ కార్యవర్గం ఆదేశించింది.

చర్చలో పాల్గొంటూ కేరళకు చెందిన శ్రీ చంద్రశేఖరన్ తమ రాష్ట్రంలో పార్టీ సభ్యులంతా సంఘటితంగా ఉన్నారని తెలుపజేశారు.

చర్చకు సమాధానం చెబుతూ శ్రీలిమాయి తమ పార్టీ కేరళ ఎన్నికలలో 35 మంది అభ్యర్థులలోనే నిలబెట్టగలదని తెలుపజేశారు. బాగా మెజారిటీ ఉన్న చోట్లలోనే ఈ అభ్యర్థులను నిలబెట్టటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

చైనా పైనగాని, ఇండోనేషియా పైనగాని, పార్టీ సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించబోయే అధికార తీర్మానాలపై చర్చకు కార్యవర్గం తిరిగి రేపు సమావేశమౌతారు. రేపటి సమావేశంలో పార్టీ నియమావళిని, కార్యక్రమాన్ని చర్చిస్తారు.

రైలు ప్రమాదం ముగ్గురి మృతి

న్యూఢిల్లీ, జనవరి 31 : ఉత్తరరైల్వేలో షాహాబాద్—ఎటావా సెక్షన్‌లో ఆదివారం స్టేషన్ మధ్యంలో నిన్నరాత్రి ఒక షంటింగ్ గూడ్సురైలు, మరొక గూడ్సురైలు వెనుక భాగాన్ని ఢీకొని ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరి ముగ్గురు గాయపడ్డారు.

ఇద్దరు ఫైర్‌మెన్‌లు, ఒకడ్రయివరు మరణించినట్టు ఇక్కడకు అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఈ సెక్షన్‌లో నడిచే రైళ్లను ఇతర మార్గాలగుండా మళ్లించారు.

ఇటావా, కాన్పూర్‌ల నుంచి సహాయ రైళ్లను పంపారని, సీనియర్ రైల్వే అధికారులు ప్రమాదస్థలికి వెళ్లారని ఈ వార్త తెలియజేసింది.

అమెరికా - రష్యా సంబంధాలు

జాన్సన్ సూచనకు రష్యా అనుకూల వ్యాఖ్య

మాస్కో, జనవరి 31 : సోవియట్—అమెరికన్ సంబంధాలు మెరుగుపడాలని అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ తన సందేశంలో పేర్కొన్న విషయంపై సోవియట్ పత్రికలు నేడు మొదటిసారిగా అనుకూలంగా వ్యాఖ్యానించినవి.

సోవియట్ వాయకులు అమెరికా సంబంధాలని అమెరికా ప్రెసిడెంట్ చేసిన సూచనకు ఈ దేశ నాయకులు సుముఖతను వ్యక్తం చేసినట్టు కమ్యూనిస్టుపార్టీ వార్తాపత్రిక 'ప్రావ్దా' పేర్కొన్నది.

ప్రతిపట్టణంలో విధిగా మంచినీటి పథకం అమలు

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం : బాపట్లలో మంత్రి శ్రీ ఆలపాటి వివరణ

బాపట్ల, జనవరి 31.

రాష్ట్రంలోని ప్రతి పట్టణంలోను, విధిగా మంచినీటి పథకాలను నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలంలో అమలు జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది మంచి నీటి పథకాలతోబాటు డ్రైయినేజి పథకాలుకూడా అమలు జరుగుతాయి.

పురపాలకమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ఈ సంగతిని 25 వ తేదీన ఇక్కడ బస్సుస్టాండువద్ద నిర్మించే మునిసిపల్ దుకాణాల సెంటరుకు శంకుస్థాపన చేస్తూ చెప్పారు.

దేశం మొత్తంమీద ఇటువంటి నిర్ణయం చేసిన కీర్తి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదేనని కూడా ఆయన అన్నారు.

సుమారు రు. 35 వేల వ్యయంతో 12 షాపులు, రెండు నెలల్లో తయారు కాగలవని యిరాంటి చర్యలు పట్టణానికి శోభ, సౌకర్యాలు సమకూర్చడ గాక మునిసిపాలిటీలకు ఆదాయం చేకూర్చి సామాన్య ప్రజలపై పన్నుభారం తగ్గించేందుకు ఉపయోగపడగలవని మంత్రి అన్నారు. మునిసిపాలిటీలు మార్కెట్లు మొదలుగాగల యిరాంటి ఆదాయం సమకూర్చే పథకాలను చేపట్టటంలో గూడా యితర రాష్ట్రాలకు మన రాష్ట్రమే మార్గదర్శి అని కూడా అన్నారు.

ఉదయం గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో మంత్రి రాగానే స్టేషనువద్ద వందలాది పుర ప్రముఖులు, ప్రజలు, కాంగ్రెసువాదులు ఘనమైన స్వాగత మిచ్చారు. వందలకొద్దీ పూలమాలలువేసి మంత్రిని ముంచెత్తివేశారు. మంత్రి శ్రీ వెంకట్రామయ్య గౌరవార్థం మునిసిపల్ ఆఫీసువద్ద యన్. సి. సి. విద్యార్థులు సైనిక వందనం చేశారు. అల్పాహార విందు జరిగింది. తర్వాత జరిగిన శంకుస్థాపనోత్సవంలో వేదోక్తంగా పూజాదులు జరిపి శ్రీ ఆలపాటి మునిసిపల్ షాపింగు సెంటరుకు పునాదిరాయి వేశారు. ఈ పథకం జయప్రదం కావాలని కోరారు. మంత్రికి యితర ప్రముఖులకు మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ వి. వి. రాఘవరావు పట్నాయక్ స్వాగతం పలికారు.

తర్వాత బాపట్ల పంచాయతీ సమితి భవనంలో జరిగిన మరో సన్మాన సభలో సమితి అధ్యక్షులు శ్రీ మద్దుకూరి నారాయణరావు మంత్రికి స్వాగతం చెప్తూ గ్రామాల్లోని చెరువులు మరమ్మత్తు పగ్గైరా పంచాయతీల బాధ్యత అయివున్నా ఆ చెరువులనుండి నీటిని పంటభూములకు యిచ్చు అధికారం లేకున్నది. అట్టి నీటిని మెట్ట పైరులకు యిచ్చు అధికారమును పంచాయతీలకు దత్తం చేసిన పంచాయతీల ఆదాయం అభివృద్ధిచెంది చెరువులు బాగు చేయబడుతున్నా, అధికోత్పత్తికి దోహదమున్నూ జరుగును. గాన అట్టి చర్యలు వెంటనే తీసుకొనవలసినదిగాను కోరారు. దగ్గు పొడు కాలవలన 70 గ్రామాలకుపైగా మంచినీటి సౌకర్యాలు లేనందుకుగాక రైతులు మంచి పంటలు సంపాదించలేకపోయారని, ప్రాథమిక విద్యాయుంకు చాలీచాలని జీతాలున్నందున, ప్రమోషన్లకు సావకాశం లేనందునా వారికి మూడు నాలుగు గ్రేడులు

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సంవత్సరం మాఘ బహుళ పక్షము 1965 సం॥ ఫిబ్రవరి 2 మంగళవారం సం॥ పాడ్యమి: రా. 10-24; నక్షత్రం: పూర్వా: వర్జ్యం: ఉ. 9-16 మొదలు 11-00 వరకు.

1965 సం॥ ఫిబ్రవరి 3 బుధవారం సం॥ విదియ: రా 11-42; నక్షత్రం: ఉ. 6-53; వర్జ్యం: సా. 2-37 మొదలు 4-20 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యొనరించిన
పరనరయత్రిమము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
నిరయణము వంచు ధర్మవిదులెల్లన్. (సుభాషితము)

శ్రీ క్రోధి సం॥ మాఘ శుద్ధ పాడ్యమి
మంగళవారం

సోషలిస్టులో చీలిక

పూర్వం కాంగ్రెసులోనే కాంగ్రెస్-సోషలిస్టుపార్టీ అనే పేరుతో ఉండి బయటికి వచ్చిన తర్వాత ఈ పార్టీ అనేక అవతారాలు ధరించింది. సిద్ధాంతి సామ్యం వున్నా, లేకపోయినా ఎవరితోనడిలే వారితో చేతులు కలిపి పార్టీ స్థాపనకు పార్టీ విలీనానికి దిగడం, తర్వాతి తిగాదాలు వచ్చి చీలిపోవడం మొదలైనవి ఈ పార్టీకి పరిపాటి అయిపోయింది. ఒకప్పటి ఈ పార్టీ ప్రజా - సోషలిస్టు పార్టీగా, సోషలిస్టు పార్టీగా చీలి పోయింది. అయితే అంతటితో దాని చరిత్ర ఆగిపోలేదు. ప్రజా సోషలిస్టు పార్టీలో శ్రీ అశోక్ మెహతా వర్గం కాంగ్రెసులో విలీనమయింది. తర్వాతి మిగిలిన సోషలిస్టుపార్టీ లోహియా సోషలిస్టులతో మంతనాలు జరిపింది సంయుక్త సోషలిస్టు పార్టీగా అవతరించింది. గూడా ఇప్పుడు తిగాదాలతో విచ్ఛిన్నమై పోయింది.

ఈ తిగాదా కొత్తగా ఏర్పడిందిగాదు. అనాదినుంచీ ప్రజా సోషలిస్టులకు సోషలిస్టులకు మధ్య వున్న తిగాదాలే ఈ విచ్ఛిత్తికి కూడ కారణమైనవి. దీనిలో సంఘటన, ఆశయాలకు సంబంధించిన అభిప్రాయాల భేదాలున్నా వ్యక్తిగత తగాదాలు అధికంగా వున్నట్లు ఈ పార్టీల చరిత్రవల్ల బోధపడుతుంది. సిద్ధాంతాలు కూడ ఈ తగాదాలనుండి తలవంచి పేరాయి. అందువల్ల ప్రజా సోషలిస్టుపార్టీలు అంతరించి సంయుక్త సోషలిస్టు పక్షం ఏర్పడినప్పటికి అది అట్టి కాలంనిలుస్తుందని అనుకోలేము. అందుకు తగినట్లే కొత్త పార్టీ అవతరించిన వెంటనే తగాదాలు తిరిగి రగలకొత్తాయి. అవి బహిర్గతం కావడానికే ఈ రగలుకును నాటంగడానికి పట్టినంత కాలం కూడ పట్టలేదు.

ఈ చీలికకు ఎవరు ఎటు వంటి కారణమైనా చువ్వలో వచ్చు. కాని ప్రధాన మైనది కారణం లోహియా సోషలిస్టుల బౌద్ధత్వమేనని చెప్పక తప్పదు. పార్టీ నాయకత్వం విషయంలో కార్యక్రమం విషయంలో వారి దేగాని ఇతరుల మాట చెవిని పట్టించుకునే లక్షణం వారిలో వున్నట్లు తోచదు. ఈ పార్టీలో ఇరు వర్గాల మధ్య సిద్ధాంత విషయాలలోకూడ తగాదాలు ఏర్పడి నట్లు కనిపిస్తుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ సంయుక్త సోషలిస్టుపార్టీ సంయుక్తంగా నిలవడి మన్నుతి అసాధ్యమై పోవడంలో ఆశ్చర్యం లేదు.

ఇప్పుడు ఈ తగాదా విచిత్ర రూపం ధరించింది. శ్రీ కామత్ ప్రభృతులు సంయుక్త సోషలిస్టు పార్టీ విచ్ఛిన్నమై పోయినట్లు ప్రకటించగా జోషి ప్రభృతులు అది ఆ విధంగా కాలేదంటున్నారు. వీరిద్దరి పంచాయితీ ఎటు పరిణమిస్తుందో ఇంకా తేలకపోయినప్పటికి ఇరువురి మధ్య ఇప్పటికే ఎడం ఏర్పడుతున్నది. ఈ తగాదాల వల్ల దేశానికి జరిగే అపకారం అంతగా కనిపించకపోయినా తత్ఫలితమైనదినూత్రం కాదు. దేశంలో పటిష్ఠమైన ప్రతిపక్షం ఏదీ లేదు. ఏ విధంగానైనా ఒక సమర్థమైన, అభ్యుదయ భావాలు గల ప్రతిపక్షం యేర్పడుతుందనుకుంటే దాని చరిత్ర - ఇంత అయోమయంగా తయారయింది. ఇందుకు ఉభయ పార్టీల నాయకత్వం కారణమని చెప్పక తప్పదు. నాయకత్వం ఈ ధోరణిలో పాగినంత కాలంలో ఉభయ పార్టీలు దేశంలో ఏమి చేయలేవు ఉండి కూడా నిష్ప్రయోజనమై ఏర్పడి పోతాయి ఇటువంటి తగాదాలు తట్టుకోలేక పూర్వం సోషలిస్టు వుద్యమం నుంచి శ్రీయుతులు అచ్యుత పట్వర్ధన జయప్రకాశ్ నారాయణ్ వంటి ప్రముఖ నాయకులు నిష్క్రమించడం సంభవించింది. అయినా ఈ నాయకులకు వివేకమున్నది కిలుగు లేదు. వారిలో వారు అంతరయుద్ధం సాగించుకుంటూ దేశంలో సవ్యమైన ప్రతిపక్షం యేర్పాటు కాని స్థితిని తెచ్చి పెట్టుకున్నారు. ఈ పరిస్థితిని ఇతర ప్రతిపక్ష వర్గాలు ఉపయోగించుకోనే పైకి వస్తున్నాయి. కమ్యూనిస్టులు చీలిపోయినా ఎవరికి వారుగా బలపడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి జిల్లాన్ని వుద్ధరించవలసిన బాధ్యత విజ్ఞులైన సోషలిస్టు నాయకు లందరిపైన వున్నది.

—:o:—

పాకిస్తాన్‌లో పత్రికల సమ్మె

ఒక పాత్రికేయుని 'హత్య' సందర్భంగా

కరాచీ, ఫిబ్రవరి 1 : గురువారం నాడు లాహోర్‌లో విధినిర్వహణలో ఉన్న ఒక వార్తా సంస్థ ప్రతినిధిని "హత్య" చేసినందుకు నిరసనగా పాకిస్తాన్ అంతటా పత్రికల వారు సమ్మె చేశారు.

శ్రీ అబిద్ అహ్మద్ ఖ్వేర్తి అనే ప్రతినిధి శ్రీ అబ్దుల్ జబ్బార్ ఆనే ప్రతిపక్ష సభ్యుని కలుసుకున్న సందర్భంలో ఎవరో గుర్తు తెలియని ఒక వ్యక్తుల బృందం జరిపిన కాల్పుల ఫలితంగా ప్రతినిధి శ్రీ ఖ్వేర్తి మరణించారు. నిజానికి ఆ కాల్పులు ప్రతిపక్ష సభ్యునిపై ఉద్దేశింపబడినాయి. ఈ కాల్పులతో తీవ్రంగా గాయపడిన శ్రీ జబ్బార్ లాహోర్ ఆస్పత్రిలో చేర్పబడ్డారు.

శ్రీ ఖ్వేర్తి మృతికి సానుభూతి సూచకంగా పాకిస్తాన్ పత్రికాలయాలు నిన్న మూసివేయబడినట్లు ప్రకటించాయి.

ప్రభుత్వ సమ్మతి గల జాతీయ ప్రెస్ ట్రస్ట్, పైర్మమ్ కూడా తమ గ్రూప్ పత్రికలు సాయంకాలం నాడు వెలువడనివి ప్రకటించారు.

పాకిస్తాన్ అంతటా పత్రికేయుల యూనియన్లు సంతాప సభలు జరిపి, ప్రదర్శనలు ఏర్పాటు చేశాయి.

పత్రికల వారు నల్లటి బాడ్జీలు ధరించారు. నగర గోడల మీద "హత్య"పై గురించి నినాదములు రాగితాలు అంటించబడినాయి.

ప్రతిపక్ష సంఘపు నాయకులలో మిక్ జిన్నా, శ్రీ జబ్బార్ పైన కాల్పులు జరిపి నందుకు క్రిస్టర్తిని విరిచిపడంగా హత్య చేసినందుకు ఖండించారు.

"శ్రీ ఖ్వేర్తి హత్య పాకిస్తాన్ పత్రికా రేయుల సందర్భమా రాజకీయ వాదుల నుండి దూరంగా ఉండమని ఒక హెచ్చరికగా ఉంది" అని పాక్ జర్నలిస్టుల ఫెడరల్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ అక్బర్ అహమ్మద్ అన్నారు.

తేరళ ఎన్నికల తతంగం

రెండు పార్టీలు-నాలుగు ఐక్యసంఘటనలు

కేరళ భవిష్యత్తు ఏలా పరిణమించనున్నదనే ప్రశ్న నేడు ఆ రాష్ట్రంలోనే, ఇతరత్రా కూడా యీవల చర్చిత వారందరి నోట వినవస్తున్నది. రాజకీయ పత్రికలు, రాజకీయశాస్త్ర పరిశీలకులు స్థానం ఈ ప్రశ్నకు సమాధానం చెప్పలేని స్థితి ఇంకా కొనసాగుతున్నది.

కేరళ శాసనసభ మధ్యంతర ఎన్నికలు జరగడానికింకా పదునారాల వ్యవధి మాత్రం ఉన్నది. ఈ రాష్ట్రంలో ప్రధానమైన రాజకీయ ఎన్నాలు లెనే అయినా నాలుగు రంగాలలో వాటిని రకాలుగా పోటీకి సిద్ధపడుతున్నాయి.

గత సంవత్సరం సెప్టెంబరు నెల 8వ తేదీనాడు అధికార పక్షంగా ఉన్న కాంగ్రెస్‌లో చీలికలు ఏర్పడిలాగానే కొనసాగుతున్నాయి. పార్టీ సభ్యత్వం కావడ మనే అది పక్షపాతం కారణమే యత్నించారు. పార్టీ సభ్యత్వం కావడ మనే అది పక్షపాతం కారణమే యత్నించారు.

ఒక విలేఖరి

సీనాన్ని లక్ష్య పెట్టకుండా అధికార కాంగ్రెస్, కేరళ (తిరుగుబాటు) కాంగ్రెస్ వర్గాలవారు పరస్పర ఎడతెగని దూషణలు ముమ్మరంగానే కొనసాగిస్తున్నారు. దాని పార్టీ శ్రేయోభిలాషుల హితబోధలు చెవి దూరనీయడంలేదు.

నెలలు తరుబడి పరస్పర దూషణ ఇంతగా కొనసాగినా కాంగ్రెస్‌లో చీలికవి రెండు వర్గాలవారి మధ్యల సిద్ధాంతికి విభేదాలేమిటో స్పష్టం కనబడలేదు. ఒకరి నొకరు వ్యతిరేకించడమే పరమావధిగా ఉభయులూ భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఈ తీవ్ర వాగ్వివాదానికి వ్యక్తి గత స్పర్థలూ, అధికార వ్యామోహము మూలకారణాలని నిస్సంశయంగా చెప్పవచ్చు.

రాజకీయ పరిస్థితి రెండు నెలల క్రితం ఉన్న దశలోనే నేడూ ఉన్నది. ముస్లిం లీగ్, దాని ద్వారా అతివాద కమ్యూనిస్టులతో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోవాలని తిరుగుబాటు కాంగ్రెసు వారులు యత్నిస్తున్నందుగా ఎవరికి పొత్తు తమకమరం లేదనే ధోరణితో, ప్రధాన కాంగ్రెస్ వారు వ్యవహరిస్తున్నారు. అయితే నూతన ముఖ్యమంత్రి శ్రీ శంకర్ తిరిగి అధికారం చేపట్టించుకోడానికి మితవాద కమ్యూనిస్టుల మద్దతు మినహా మరో మార్గంలేదని భావించడం, మితవాదకమ్యూనిస్టు వర్గాలు కాంగ్రెసులో ప్రవేశించడం తమ పార్టీ వారి ప్రాబల్యం క్రిందకు పోతున్నదని వామపక్షీకులు భావిస్తున్నారు.

ఇక రాష్ట్రంలో రెండవ ప్రధాన పక్షమైన కమ్యూనిస్టు పార్టీకి సూత్రపరమైన కాంగ్రెస్‌లోని విభేదాల వల్ల ప్రయోజనం సిద్ధిస్తుంది. అయితే కమ్యూనిస్టులు కూడా రెండు వర్గాల క్రింద చీలిపోయి అంతంగా ఘర్షణ పడుతున్నారు. వారు పరస్పర జన్మ సంఘటన స్థాపకులై ఐతపడుకు కలిగేటు వ్యాయామాలైనా యత్నించి గెలిచి కూడా ఎన్నికలలో అంగీకరించి, సంఘటితపక్ష పదానికి తక్షణమే యత్నించాలి.

కేరళ ప్రజలు, ప్రజాస్వామిక పరిపక్వతతో ఈ కార్యాయం సైన్యమే సంభవిస్తే అందులు బాధ్యత కాంగ్రెస్ అధిష్ఠానవర్గం విడే అని చరిత్ర తీర్పు చెప్పకపోదు.

ఇది ఇలా ఉండగా ఎన్నికలలో సంపూర్ణ మెజారిటీ ఒక్క పార్టీకి లభించడం క్లిష్టమే నిస్సహ మంత్రిత్వాన్నికి వ్యతిరేకంగా జరిగిన త్రాత్మక పోరాటం ఒరిపిన్నటి ఐక్యతకు నేడు తిరిగి పొరిలడం అవసరం.

ఈ సమస్య పరిష్కారం నుంచి సాధ్యకాదన్నమాట నిజమే. 18 సంవత్సరాలుగా ప్రజాస్వామ్యదరంతో పరిచయం పరిణామం పెరిగి, కమ్యూనిస్టులు సత్యవాసంచేసి అవకాశం ఎట్టి పరిస్థితులలోను కలుగనీయరాదన్న దృఢ సంకల్పంతో కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వ్యవహరించింది.

కమ్యూనిస్టు ముప్పును నివారించడానికై కేరళ ముస్లింలీగును ప్రజాస్వామిక పక్షంగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం గుర్తించాలి. పోషించి, తిరుగుబాటు కాంగ్రెస్ వారుగా కమ్ కోర్కెలను

10 కోట్ల డాలర్ల సైనిక సహాయం

భారత్‌కు యివ్వడానికి అమెరికా సిద్ధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

రక్షణ సామాగ్రి, రక్షణ సదుపాయాల రూపేణా సాలీనా 10 కోట్ల డాలర్ల మేరకు అమెరికా భారత దేశానికి సహాయ పడినున్నట్లు తెలుస్తోంది.

మాత్రపాయంగా అమెరికా ప్రభుత్వం అంగీకరించిన తొలి మొత్తంలో సగం భారత దేశం అమెరికాకు వాయుదాల మీద అప్పు తీర్చ వల్సి ఉంటుంది.

ఈ విషయాన్ని పురస్కరించుకునే ఈ నెలలో ఢిల్లీలో చర్చలు ప్రారంభం అవుతాయి. ఏయే ఆయుధ సామగ్రిని ఎటువంటి నిబంధనలలో కోరాలిఅనే విషయంలో గా మొదట ఇక్కడా. తర్వాత వాషింగ్టన్‌లో చర్చలు జరుగుతాయని తెలుస్తోంది. ఇవి మార్చిలో జరుగుతాయి.

5 కోటా ఉచిత సహాయం మాటవరే, అప్పుగా తీసుకుని వాయిదాల మీదుగా తీర్చాల్సిన 5 కోట్ల డాలరు పైచిలుకు మొత్తము వున్నందున, ఆ వ్యవహారం ఎంత లాభకరంగా వాడుకోవాలనే విషయం మీద చర్చలు చర్చలు జరుగనున్నాయి.

అయితే ఇంతవరకు రక్షణావసరాలకు అమెరికా నుంచి కొనుక్కుంటున్న కొన్ని సామాగ్రులను ఈ "అప్పు" రూపేణా రాగల సహాయంలో చేర్చగల అవకాశాలు లేక పోలేదు ఈ వాయిదాల పరిమితి 50 సంవత్సరాల దాకా ఉన్నా ఉండొచ్చునట. కాని అమెరికా తలపెట్టిన ఈ ఆయుధ సాయంలో ఒక ముఖ్యమైన నిబంధన ఉన్నది ఈ రక్షణాయుధాలకు కమ్యూనిస్టు చైనా మీద మాత్రం ప్రయోగించాలి. అప్పుడప్పుడు ఈ విషయంలో అమెరికా తన పరిశీలకుల ద్వారా వాస్తవాన్ని తెలుసుకొని జాగ్రత్తపడట కూడా.

అప్పు రూపేణాఇచ్చేయి సహాయాన్ని డాలర్‌లలోనా ? లేక రూపాయిలలోనా ? ఎలా వసూలు చేసుకుంటుందో ఇంకా తెలియలేదు కాని, చైనా వారు తీర ప్రాంతాలమీద దాడి చెయ్యలేరు గనుక నానికా బలగం గాని, నౌకా రక్షణ సామగ్రి కాని భారత్‌కు అక్కర్లేదనే అభిప్రాయంలో అమెరికా ఉన్నట్లు తెలుస్తోంది

మొత్తం మీద ఇటీవల కొందరు నౌకా సిబ్బంది ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడానికి మాత్రం అమెరికా అంగీకరించింది.

రక్షణోత్పత్తి అవసరాలను పరిశీలిస్తే అమెరికా సాయం చాలా చెప్పుకోదగ్గది. ఒక కర్మాగారాన్ని ఇచ్చేయడంతో పూరుకోక ఇతరత్రా దేశంలో ఇంకా రక్షణోత్పత్తి కేంద్రాలను నెలకొల్పు కొనేందుకు అమెరికా విడిభాగాలను, అవసరమున్న సామగ్రిని ఇవ్వ సిద్ధమైంది బహుశా ఈ అవకాశం ఈ ఏడే రావచ్చును అమెరికా పరిశీలకులు ఒకే పరికరాన్ని రెండు వాడు కేంద్రాలు ఉత్పత్తి చేయడం కన్నా కేటాయింపుగా ఒక్కొక్క ఆయుధ సామగ్రి కేంద్రం ఒక్కో రకం పరికరాన్ని చేయడం అవసరమని భావించారట

వాతే బ్రిటన్ సంగతి : వది కోట్ల పౌనుల సహాయం ఉచితమే అయినా ఇంకా కావాలి అంటే ప్రస్తుత పరిస్థితుల అప్పు రూపేణా మాత్రమే సాధ్యం గాని, ఉచితంగా ఇవ్వలేదన్నట్టు తెలుస్తోంది.

—o—

గాంధీజీకి రష్యా జోహార్లు

మాస్కో, జనవరి 3 : నిన్న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోవియట్ వార్తా పత్రికలు రేడియో ఆయనకు జోహార్లు అర్పిస్తూ సామ్రాజ్యతత్వం వంద తత్వానికి వ్యతిరేకంగా ఆయన నిర్వహించిన పాత్రను అభినందించినవి.

సోవియట్ వార్తాపత్రికలలో ప్రచురిస్తున్న వ్యాసాలలో సాంఘిక దురాచారాల నుంచి విముక్తి, రక్షణాధికారాలో జాతి వ్యతిరేకత ఉద్యమానికి మహాత్మా గాంధీ చేసిన కృషిని త్యాగాన్ని ప్రశంసించారు.

గాంధీజీ పీడిత జాతికి విముక్తుడని ఆయన టాల్‌స్టాయ్‌కి మంచి స్నేహితుడని రేడియో ప్రసారాలు పేర్కొంటూ టాల్‌స్టాయ్ గాంధీల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి ప్రస్తావించినవి.

బ్రిటిష్ వలసతత్వానికి వ్యతిరేకంగా భారతీయులను రెచ్చగొట్టడంలోను, సాంఘిక పోరాటానికి ప్రజలలో నిరీక్షణ నెలకొల్పడంలో గాంధీజీ నిరహంకార పాత్రను జోహార్లర్పించారు.

గాంధీజీ పిలుపులో ఒకప్రముఖ జర్నలిస్టు జనరల్ కౌపిల్ గాంధీజీ పై ప్రచురించిన వ్యాసాన్ని మాస్కో రేడియో ప్రసారంచేసింది.

—o—

రాజమండ్రిలో సారస్వత సభ

రాజమండ్రి, జనవరి 31 — [illegible] సారస్వత సభ [illegible] ఆధ్వర్యంలో జరిగింది. [illegible] కవి సమ్మేళనం [illegible] శ్రీ [illegible] —వెంట [illegible] కవి సమ్మేళనం [illegible] గారి పద్యం [illegible]

9 కోట్ల సంవత్సరాల నాటి మొసలి

విడూమీ, జనవరి 31 : 9 కోట్ల సంవత్సరాల నాటిదని నమ్మబడుతున్న ఒక మొసలి శిరస్సు ఆస్ట్రేలియా ఉత్తర వైజీరియాలోని ఎగడ్స్ ప్రాంతంలో కనుగొనబడింది.

ఒక పురాణ జంతు శాస్త్రజ్ఞుడు చెప్తున్న ప్రకారం ఈ మొసలి ప్రస్తుతం భారత్‌లో ఉన్న ప్రాణాదం కలుగజేయని మొసళ్ల జాతికి చెందిన దని తెలుస్తోంది.

బందరులో గోధుమ సరఫరా ఏర్పాటు

జిల్లా కలెక్టరు ఉత్తర్వు

బందరు, జనవరి 30— ఈ పట్టణంలో వాడకం దారులకు సరైన ధరకు సక్రమంగా పంపిణీ జరిగేందుకుపీలుగా గోధుమలు, మైదా, రవ్వ, ఫిబ్రవరి 1 నుండి పంచదార కార్డులపై సరఫరా చేయించేందుకు జిల్లా కలెక్టరు నిర్ణయించారు.

వాడకందార్లు తమ పంచదార కార్డులపై నెలకు 1 కి మూడు కిలోలు గోధుమలు, రెండు కిలోలు మైదా, 1 కిలో రవ్వ పంచదార వర్తకులవద్ద కొనుక్కోవచ్చు. ఇందుకోసం 553 క్వింటాల్సు గోధుమలు, 237 క్వింటాల్సు మైదా, 118 1/2 క్వింటాల్సురవ్వ ఫిబ్రవరి నూపానికిగాను 79 మంది చిల్లర వర్తకులకు కేటాయిస్తూ ఇక్కడి రివిన్యూ డివిజన్సల్ ఆఫీసరు శ్రీ ఎన్. మదన్‌మోహన్‌రెడ్డి నిన్న ఉత్తర్వులు జరిపారు. గోధుమలు కిలో 55పై, మైదా కిలో 75 పై, రవ్వ 79 పై, ధర మీద సబ్సిడీ చేస్తారు.

(స్వ. వి.)

లావోస్‌లో సైనికాధికారుల తిరుగుబాటు విఫలం

ప్రధాని ఫౌమాతో విప్లవనాయకుల మంతనాల పరిణామం

వియంతియాన్, ఫిబ్రవరి 1 : కొంతమంది సైనికాధికారులు ఒక్కుడి ప్రభుత్వం మీద తిరుగుబాటు జరిపి, అధికారాన్ని తమ హస్తగతం చేసుకున్నారు. వారు రహదారులకు అవరోధాలు కల్పించి ఒక రేడియో కేంద్రాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ తిరుగుబాటు ప్రధాని శ్రీసువన్నఫౌమా వసతిభవన లో జరిగిన సమావేశానంతరం అంతకు మొందిపట్టు కొత గా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

సైన్యాన్ని పటిష్ఠం చేయటమే తమ ఏకైక లక్ష్యమని విప్లవ నాయకులలో ఒకరైన కర్నల్ బౌన్‌లెట్ ప్రకటించారు ఈయన వియంతియాన్‌లోని సైనిక ప్రధాన కార్యాలయం అధిపతి.

విప్లవం తీసుకువచ్చిన సైనికాధికారుల బందం గత రాత్రి రేడియో కేంద్రాన్ని స్వాధీనం చేసుకుని, ఈ సంగతి ప్రకటించింది.

తిరుగుబాటు సందర్భంగా వియంతియాన్‌కు సుమారు రెండువైపుల్ల దూరంలో ఇద్దరు సైనికులు మరణించారని, అక్కడ తిరుగుబాటువర్గం అనుయాయులు, జనరల్ కౌపసిత్ అభే సైనికులను ముఖాముఖి ఎదుర్కొవలసివచ్చిందని అధికారి వరలవారు తెల్పారు గత ఏప్రిల్‌లో జరిగిన మితవాద వర్గం తిరుగుబాటుకు జనరల్ కౌపసిత్ అభే నాయకత్వం వహించారు.

విఫల తిరుగుబాటు జరిపిన వరం అనుమాయులు రహదారిలో వందేసి గజాలకు ఒక్కొక్కటి చొప్పున ఐదు అవరోధాలు కల్పించారు. అక్కడకు రెండు వందల గజాల దూరంలో జనరల్ కౌపసిత్ అభే సైనికులు రెండు గుంపులు అండ చూచుకుని. ఈ చర్యను గమనించారు.

తిరుగుబాటు విఫలం !

ప్రధాని శ్రీ సువన్న ఫౌమా వసతి భవనంలో జరిగిన సమావేశానంతరం, కొందరు లావోస్ సైనికాధికారులు నిన్న తీసుకు వచ్చిన విప్లవం ఫలితాలు కనిపిస్తాయని రాజధాని వర వదారి రేగు పేర్కొన్నారు.

సమావేశానంతరం విప్లవ నాయకులు [illegible] ఆధ్వర్యంలో [illegible] సమావేశం [illegible] 15 [illegible] గ్రామంనుంచి [illegible] సైనిక [illegible] ఉపసంహరించడానికి [illegible] గీకరించారు.

సైనికాధికారులు పై వచ్చిన ఈ తిరుగుబాటు [illegible] 13 [illegible] వ్యవధిలో అంత మొందింది. దీనికి రాజకీయ లక్ష్యాలు లేవు.

సింగరేణి బొగ్గు విడుదల

25 లక్షలు మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 : సింగరేణి బొగ్గు గనులలో నిల్వల విడుదల సందర్భములో ప్రభుత్వం లోగడ యిచ్చిన 25 లక్షల రూపాయల అప్పును, రాష్ట్ర మంత్రివర్గం యివాళ సమావేశమై ధృవపరచింది.

మంత్రివర్గ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

మంత్రివర్గం ఈ సారు ఆ వ్యయాలను పరిశీలించి ఆమోదించింది. భూమి తనఖాబ్యాంకు, సహకార సంఘాలకు, రిజిస్ట్రేషన్ సుంకము సౌకర్యము ఏర్పాటు సందర్భములో రాయలసీమకు లక్షా డెబ్బయి అయిదు వేలు రూపాయలు, తెలంగాణాకు రెండు లక్షలు ఇరవై వేలు మంత్రివర్గం మంజూరు చేసింది.

సహకార కేంద్ర బ్యాంక్ షేర్ ధనముగ28 లక్షల ఈ సమావేశంలో మంజూరు చేయబడినది. ఇందులో 20 లక్షల రూపాయలు రాష్ట్ర సహకార బ్యాంక్‌కు, కాకినాడ కేంద్ర సహకార బ్యాంక్, రాజమండ్రి కేంద్ర సహకార బ్యాంక్, బందరు కేంద్ర సహకార బ్యాంకుకు, భువనగిరి కేంద్ర సహకార బ్యాంకుకు ఒక్కొక్క దానికి రెండు లక్షల చొప్పున మంజూరు చేయబడినవి.

—o—

మద్రాసులో డి ఎమ్. కె. నాయకుల విడుదల

మద్రాసు ఫిబ్రవరి 1: ఇటీవల మద్రాసు రాష్ట్రంలో జరిగిన హిందీ వ్యతిరేకోద్యమ సందర్భంలో అరెస్టు కాబడిన డి. ఎమ్. కె. నాయకులు శ్రీ అన్నాదురై తదితరులను పోలీసులు ఈ తెల్లవారుజామున విడుదల చేశారు. శ్రీయుతులు ఎమ్. ఎమ్. రాజేంద్రన్ ఎం. ఎల్. ఏ., డి. వి. నారాయణస్వాములను మటుకు విడుదల చేయలేదు. శ్రీ రాజేంద్రన్ సినిమా నటుడు కూడాను.

విడుదలయిన వారిలో శ్రీయుతులు కె. మనోహరన్, ఎ. ఆర్. వెజియన్, ఆర్. ధర్మలింగం, శివశంకరన్, మోతీయాగన్, సీతారమన్ ఉన్నారు.



రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో ఏర్పాటు చేసుకున్న ప్రదర్శనశాలలో పోటీలో రాజస్థాన్ కాలువను ప్రదర్శించిన రాజస్థాన్ ప్రదర్శన శకటానికి ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ అత్యుత్తమ శకటానికి ఉద్దేశించిన ట్రాఫీని బహూకరించినప్పటి చిత్రం. రెండవ బహుమతి మత్స్యపరిశ్రమను ప్రదర్శించిన గోవా శకటానికి వెళ్ళింది.

సమితిపై చైనా దాడికి సమిష్టిగా ప్రతిఘటన

బిల్ గేట్, ఫిబ్రవరి 1 : ఐక్యరాజ్య సమితిమీద చైనా చేస్తున్న దాడిని, నూతన ప్రపంచ సంస్థ ఏర్పాటుకై ఆ దేశం చేస్తున్న ప్రలోభాలను ప్రతిఘటించేందుకు, యుగోస్లావియా, నురి కొన్ని ఇతర ప్రముఖ విబంధ రాజ్యాలతో కలిసి కట్టుదిట్టమైన ఉద్యమాన్ని ఒకటి - ప్రత్యేకించి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా రాజధానులలో - ప్రారంభించవచ్చునని సీ. టి. ఐ. ఫిలిఫికి వ్రాస్తున్నాడు.

సమితి నుంచి నిష్క్రమించేందుకు తాము చేసుకున్న నిర్ణయాన్ని పునః పరిశీలించ వలసిందిగా ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నోకు, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో, సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే సమిష్టిగా చేసిన విజ్ఞప్తికి ఇది (ఈ ఉద్యమం) అనంతర చర్య అని భావించవచ్చు.

—o—

త్రివేంద్రం, ఫిబ్రవరి 1 : ఈ మధ్యాహ్నం 12. 5 గంటలకు ప్రధాని శ్రీ శాస్త్రి విమానంలో ఇక్కడ నుండి ఎర్నాకులానికి బయలు దేరారు.

సేట్ బ్యాంక్ అభివృద్ధికి శ్రీ బుర్రా వెంకటప్పయ్య ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— 1959 లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అనుబంధ బ్యాంకిగా పునర్నిర్మించబడిన తర్వాత హైదరాబాద్ స్టేట్ బ్యాంకు సాధించిన పురోగతి గణనీయమని స్టేట్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ బుర్రా వెంకటప్పయ్య నేడిక్కడి పేర్కొన్నారు.

ఈ బ్యాంకు డిపాజిట్లు 38 కోట్ల రూపాయలకు పెరిగినవని, అది ఇచ్చేప్పుడు 19 కోట్ల రూపాయలకు పెరిగినవని ఆయన చెప్పారు.

స్టేట్‌బ్యాంకు స్థానిక ప్రధాన కార్యాలయం ఇక్కడ స్థాపించడంలో గతంలో కంటే భారత స్టేట్ బ్యాంకు, హైద్రాబాద్ స్టేట్ బ్యాంకుల మధ్య కార్యక్రమాలు మరింత సమన్వయం చేయవచ్చునని, ఈ ప్రాంతం వ్యవసాయ పారిశ్రామిక, వాణిజ్య వర్గాలకు ఎక్కువ తోడ్పాటు లభించగలదని ఆయన అన్నారు.

స్టేట్ బ్యాంకు స్థానిక ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవ సభకు శ్రీ వెంకటప్పయ్య అధ్యక్షత వహిస్తూ పై విధంగా అన్నారు.

శ్రీ వెంకటప్పయ్య ఇంకా ఇలా అన్నారు:

"భారత స్టేట్ బ్యాంకు హైదరాబాద్ మండలం స్థానిక బ్యాంకు చరిత్రలో అత్యంత ప్రధానమైన ఘట్టం.

"కొద్ది మాసాలలో స్టేట్ బ్యాంకు చరిత్రలో దశాబ్దం పూర్తి అవుతుంది. పాదుపు మొత్తాలను సమీకరించి, ఈ మొత్తాలను అప్పులు ఇవ్వడం ద్వారా ఉత్పత్తి పెంపుదల మార్గాలకు మళ్ళించడంలో స్టేట్ బ్యాంకు నిర్వహిస్తున్న పాత్ర గణనీయమైనది.

"గత తొమ్మిదేండ్లలోనుకూడా డిపాజిట్లు, అప్పులు కూడా మూడింతలు పెరిగినవి. నేడు స్టేట్ బ్యాంకు డిపాజిట్లు విలువ 650 కోట్ల రూపాయలు కాగా, ఇది ఇచ్చిన అప్పుల మొత్తం 400 కోట్లు.

"ఆంధ్రప్రదేశ్ తన వ్యవసాయ సంపదతో పాటు, పారిశ్రామీకరణలో ముందంజ వేస్తున్నది. ఇటీవల సెక్కు నూతనపరిశ్రమలు వెలసినవి. ఈ ప్రాంతంలో అభివృద్ధిలో స్టేట్ బ్యాంకు నిర్వహిస్తున్న పాత్ర సంతృప్తికరమైన ఇప్పుడు లోగడకంటే ఎక్కువ కృషి చేస్తుంది.

హైదరాబాద్ మండలం

"హైదరాబాద్‌లో ఏర్పడనున్న మండలంలో ఆ ప్రాంతానికే సంబంధించిన ప్రాంతాలు ఇమిడి వుండవచ్చు. ఈ సందర్భంలో చిత్తూరు, నెల్లూరు జిల్లాలు హైదరాబాద్ మండలంలో లేవు. బళ్ళారి, రాయచూర్, గుల్బర్గా, బీదర్, మిగతా ఆంధ్ర జిల్లాలు, తెలంగాణా జిల్లాలు వున్నవి. ఈ మండలం వ్యాపార, వాణిజ్య సౌకర్యం దృష్ట్యా ఏర్పాటు చేసిన తప్ప, రాజకీయానికి సంబంధించిన కాదని" శ్రీ బుర్రా వెంకటప్పయ్య నిన్న సాయంత్రం స్టేట్ బ్యాంకులో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో నెల్లూరు, చిత్తూరు, జిల్లాలు హైదరాబాద్ మండలంలో ఏర్పడ [illegible]

బ్రహ్మానంద రెడ్డి విమర్శ

(1 వ పేజీ తరువాయి)

ఈ సందర్భంలో విద్యార్థులకు సౌకర్యకలిగించ దల్చుకోలేదు. దేశంలోని ప్రతి ప్రాంతము నకు న్యాయం జరుగుతుందని అవసరం అన్నారు ముఖ్యమంత్రి

"ఏ ప్రాంత మయినా, దాని దృష్టిలో ఏర్పడిందే గాని, పరిపాలనా దృష్టిలో ఏర్పడింది గాని, న్యాయముగా పరిపాలించి అదే పలెనన్నది, దేశ విదితమైన సత్యము."

వ్యవసాయ రంగమున ఆంధ్ర ప్రదేశ్ మంచి స్థితిలో ఉన్నదన్నది మీ కందరికీ తెల్సు. అందుకు మనం విచారించడంలేదు. గిర్జను న్నాము విదేశీ ద్రవ్య కొరత కటకటగా ఉంటున్నప్పుడు, విదేశాల నుంచి మనం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవల్సి ఉంటున్నప్పుడు దేశములోని, లోటు ప్రాంతాలకు 7 లక్షల టన్నుల వరకు ఆహార ధాన్యములను ఆంధ్ర అందజేయ గలగడం గొప్ప విషయమే. వీలైతే ఇంకా హెచ్చుగా కూడా సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువ కాలవలకు ఈనీడు, పై ఏడు 10 కోట్ల వరకు కేంద్ర ఆర్థికమంత్రి ఈ రాష్ట్రమునకు కేటాయింపగలిగినందుకు నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇందువల్ల ఆరు లక్షల ఎకరాలకు నీటిని మనం చేయడానికి అదను లభ్యమైంది. ఇంతకుపూర్వమే ఇట్టి సహాయం లభ్యమైనచో ఫలితములు ఇంకా ముందు లభించి ఉండేవి. నాగార్జునసాగర్ ప్రాంతాన ఇతర ప్రాంతముల రైతులు పునరావాస సౌకర్యాలు, వ్యవసాయాభివృద్ధికి స్టేట్ బ్యాంకు చేసిన సేవకు కృతజ్ఞతను డామ్ కట్టడం కలువ తవ్వడం సులభం కావచ్చు. పాలం వరకూ బోదెకాలవలను తీసుకు వెళ్లటంకూడా జరగాలి. తుంగభద్ర ప్రాజెక్టు క్రింద వచ్చిన అనుభవంతో, ప్రాజెక్టు కాలవల నిర్మాణం అయ్యే సరికి పిల్లకాలవల బోదెల నిర్మాణంకూడ పూర్తిచెయ్యాలనుకున్నాము. ఇది సిద్ధమయిన రైతులు ఇదివరకు సిద్ధముగా లేకుండిరి. ఇప్పుడు సాగుచేయుటకు రైతులు సిద్ధముగా నుండుటకు సౌకర్యములు కల్పించబడుతున్నవి. డామ్ నిర్మాణం అయ్యేసరికి కాల్వలతోపాటు బోదె నిర్మాణం పూర్తి చేస్తున్నాను. రైతులకు సర్వవిధముల సహాయం చేయవలసి ఉన్నది."

సికింద్రాబాద్ కేంద్రముగా, దక్షిణ కేంద్ర రైల్వే మండలం ఏర్పాటు చేస్తున్నామనే నిర్ణయ ప్రకటన ప్రశిష్ట శ్రీ పాటిల్‌కు దక్కింది. ఈ రోజులో న్యాయం జరుగుటకుకూడా ఏండ్లు పట్టుట విచారకరము. (నవ్వు) ఇదేదో ప్రాంతీయ దృష్టితో లేదా భాషా దృష్టిలో చెప్పటగాదు. భారతదేశము సర్వతోముఖముగా ముందంజవేయవలెనన్న అన్ని ప్రాంతాల ప్రజలకు అభ్యుదయ కార్యక్రమములతో న్యాయంజరుగవలయును.

శ్రీ రెడ్డి ఇంకా ఇలా అన్నారు :

ఆంధ్రప్రదేశ్ వక్కని తీర్మాణ స్థితి గలది. మీకు అది అనుభవైకసిద్ధమే (హర్షం) రాజకీయ వాతావరణం కూడా బాగానే ఉంది. ఇక్కడి నాలుగు కోట్ల ప్రజానీకం అభ్యుదయ పథంలో అమలుపొందు అన్నివిధాలకు సహాయంచేయ సిద్ధంగా ఉన్నారు. భారతదేశ మంతయు సర్వతోముఖముగా అభివృద్ధి పొందవలెనని కోరు రాష్ట్రం మనది. అయితే ఇతర ప్రాంతాలతో పోల్చిచూసినప్పుడు పరిశ్రమలలో కొంత వెనుకబడిన రాష్ట్రమనే చెప్పాలి. ఈ లోటు సర్దుబాటు గావాలి. సర్దుబాటు కార్యక్రమములో భారత దేశమునకు చెందిన ఏ ప్రాంతము వారు ఇక్కడి పరిశ్రమ నెలకొల్పుటకు ముందుకు వచ్చినా మేము సహాయం చేయ సిద్ధంగా నున్నాము. మున్ముందు ఈ రాష్ట్రంలో పరిశ్రమలు విరివిగా నెలకొల్పబడగలవని గాఢముగా విశ్వసిస్తున్నాను. ఈ విషయంలో వెంకటప్పయ్యగారి వారి సహచరుల సహకారం ఇతోధికంగా లభించగలదని ఆశిస్తున్నాను".

అయితే ముందు ఒక విషయం ప్రస్తావించక యుండజాలను. హైదరాబాద్ మండలంలో నెల్లూరు, చిత్తూరు మండలముల మినహాయించినందుకు తమ విచారాన్ని వెలిబుచ్చుతూ, వాటినికూడా చేర్చాలని కోరుతూ అనేకమంది శాసనసభ్యులు ఇతరులు వ్రాస్తున్నారు. గుల్బర్గా, రాయచూర్, బళ్ళారి ప్రాంతములు ఇందు చేర్చిన సంగతి నాకు తెల్సు. ఇప్పటి ప్రజల ఆందోళనను గమనించవలెనని కోరుతున్నాను. ఇప్పుడు [illegible]

"ఆసుపత్రులలో దేశీయ వైద్య సౌకర్యాలుకూడాముఖ్యమే"

డాక్టర్ కొఠారి సూచన: వైద్యకళాశాలలకు ప్రత్యేక ఆర్థిక సంస్థ ఏర్పాటుకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:

వైద్య శాస్త్రాన్ని ఆయుర్వేదం, హోమియోపతి, అల్లోపతి అనే సిద్ధాంతుల కింద వర్గీకరించడం అర్థం కానిదని, రోగికి ఉత్తమమైన చికిత్సలభించడానికి వీలుగా ఆసుపత్రులలో పాశ్చాత్య, దేశీయ వైద్య చికిత్సా సౌకర్యాలు రెంటినీ కూడా కల్పించాలని విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. కొఠారి నేడిక్కడ సూచించారు.

వైద్య ఆయుర్వేదానుసంధానభారతీయసంఘంఅయిదవ వార్షిక సభకు డాక్టర్ కొఠారి ప్రారంభోత్సవం చేస్తూ పాత పద్ధతి అని చెప్పి దీని వదలివేయరాదని అన్నారు.

వైద్య విద్యలో నూతన ప్రయోగాలు చేయాలని, వివిధ అవసరాలకు అనుగుణంగా మారుతూ వచ్చి పది సంవత్సరాలవరకు వైద్య విద్య కోర్సులు నిర్వహించే చైనా వారి అనుభవాలను మనం కూడా గ్రహించాలని ఆయన చెప్పారు.

ఆధునిక పద్ధతులను, పరిణామాలను తెలుసుకొనడానికి వీలుగా పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థులు ఇంగ్లీషులోనే కాక, రష్యన్ భాషలో కూడా ప్రావీణ్యం గడించాలని ఆయన సూచించారు.

కొన్ని వైద్య కళాశాలలో అధ్యాపకులు సగం లాల్సి కళాశాలలు లేక ఆసుపత్రులలోకంటే సెక్రటేరియట్‌లో గడుపడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

ఈ కళాశాలలో యూనివర్శిటీ మాదిరిగానే నడుపాలని, ఈ కళాశాల అధ్యాపకులు గా వైద్య వృత్తి చేసే వారినే నియమించాలని. ఎక్కువ మంది వైద్యం వృత్తిగా కల వారితో కూడిన స్వతంత్ర సంస్థ వీటి ఆర్థిక వ్యవహారాలు పరిశీలించాలని ఆయన సూచించారు.

వైద్యవిద్య ఆర్థిక సహాయ సంస్థ

యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ మాదిరిగా భారత వైద్య విద్య ఆర్థిక సహాయ సంస్థను ప్రారంభించాలని కూడా డాక్టర్ కొఠారి సూచించారు.

దేశంలో వైద్య విద్య అభివృద్ధికై ఆరోగ్య మంత్రిత్వ శాఖ, తదితరులు ఇచ్చే నిధుల పంపిణీ బాధ్యత ఈ ఆర్థిక సహాయ సంస్థకు అప్పగించాలని ఆయన చెప్పారు.

నిధులు ఏ విధంగా వినియోగించాలో ఉత్తమంగా తెలిసిన వారికి వాటి పంపిణీ బాధ్యతను అప్పగించడం ఎంత ఉపయోగకరమో యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్వహణవల్ల బుజువయినదని ఆయనచెబుతూ, ఈ సంస్థలో ఎక్కువమంది వైద్యులే సభ్యులుగా నియమించాలని సూచించారు.

ఈ సంస్థ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌తో సమానంగా వుండవలసిన అవసరం లేదని, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌తో సమానంగా వుంటూ అది స్వతంత్రంగా వ్యవహరించవచ్చునని ఆయన చెప్పారు.

—o—

ఎడ్లతో పోరు

మెక్సికోలో 29 మంది మృతి

మెక్సికో, ఫిబ్రవరి 1 : మెక్సికోలో సాంప్రదాయ సిద్ధంగా జరిగే "ఎడ్లపోరు" ప్రదర్శనలో కలిగిన తికమక వలన 29 మంది చనిపోవటమూ, వందలాది ప్రజలకు గాయాలు తగలటము జరిగింది.

ఈ దుస్సంఘటన నిన్న జరిగింది.

ప్రదర్శన స్థలానికి వస్తున్న వారి మధ్య, బయటికి పోతున్న వారి మధ్య చిక్కుకున్న అదృష్టహీనులలో 29 మంది చనిపోవటం వందలాది గాయ పడటం జరిగింది.

ఒక చిలిపి యువక బృందం నవ్వులాట చర్య ఫలితంగా ఇది జరిగిందని చూచిన వారు చెబుతున్నారు. ప్రజలను భయపెట్టాలనే చిలిపి ఉద్దేశ్యంతో వారు మొదట వెనక నుంచి ప్రజలను హటాహటిని నెట్టటం చేత, ఆదుపు తప్పిన ఎద్దులు విజృంభించాయనే భయంతో ప్రజలు బెదరటంతో ఈ దుస్సంఘటన జరిగింది.

—o—

ప్రముఖ అంతర్జాతీయ వాయులీన విద్వాంసుని భారత్ పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 31 : ప్రముఖ అంతర్జాతీయ వాయులీన విద్వాంసుడు, భారత శాస్త్రీయ సంగీతంలో ప్రవీణుడు అయిన శ్రీ యహుదీమెనుహిన్ తన ప్రపంచ పర్యటనలో భారత్‌ను సందర్శించబోతున్నారు.

ఆయన ఈ సంవత్సరాంతానికి భారత్‌కు వచ్చి దేశంలో న్యూఢిల్లీ, ఇంకా కొన్ని ఇతర ప్రాంతాలలో సంగీత కచ్చేరీలు చేయగలరని తెలుస్తోంది. ఈయన పాశ్చాత్యులలో భారతీయ సంగీతం అంటే ఉత్సాహం కలిగించడానికి చాలా ప్రయత్నం చేశారు.

రైస్ మిల్లరపై ఆరోపణల విచారణ

నిపుణుల సంఘం నియామకం

సూచన

విజయవాడ, జనవరి 31 —

రైసుమిల్లుపై కిల్లీ ఆరోపణల విచారణకు ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని నేటి ఉదయం ఇక్కడి రాష్ట్ర రైస్ మిల్లర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర మిల్లర్ల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ రోశయ్య సూచించారు

ఉదయం సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ కె. రోశయ్యగారు దేశంలో రైసుమిల్లు పరిశ్రమ చిరకాలంగా వర్ధిల్లుతున్నదని, తాతా, బిర్లాలవంటి కోటీశ్వరుల చేతులలో కాక మధ్యతరగతి ప్రజలే యీ పరిశ్రమను నిర్వహిస్తూ దేశంలోని కోట్లాది ప్రజానీకానికి ఆహార పదార్థాలను అందచేస్తున్నారని, ప్రభుత్వం యీ పరిశ్రమలో ఒక్క సయాసైనా అయినా పెట్టుబడి పెట్టడం లేదని, అంతేకాక అనేక యితర పరిశ్రమల కిచ్చే సహాయం, సాంకేతిక సదుపాయాలు యీ పరిశ్రమకు యివ్వటం లేదని, పైగా మిల్లర్లు బియ్యాన్ని బుద్ధిపూర్వకంగా నూకలు చేస్తున్నారని, రాళ్ళు, మట్టిగడ్డలు కలుపుతున్నారని శాసనసభలోను, యితరత్రాకూడా దారుణమైన అర్థరహితమైన, ఆధారరహితమైన ఆరోపణలు చేయటంకేవలం యీ పరిశ్రమలో నిమగ్నులైనవారిని కించపరచటం, కుక్కను శిక్షించటానికి ముందుగా పిచ్చికుక్క అని పిలిస్తే గాని శిక్షించడం సాధ్యం కాదుకాబట్టి ఏదో ఒక నేరం ఆరోపించి శిక్షవిధించటం తగదని విజ్ఞప్తిచేశారు

ఈ నేరారోపణ విషయమై విచారించేందుకు ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని కూడా సూచించారు. ఆ నిపుణులు సాంకేతికమైన పరికరముల సహాయంతో మట్టిగడ్డలు, రాళ్ళు లేకుండా చేయటానికి వీలుంటే అటువంటి ఆధునిక సాంకేతిక పరికరముల నేర్పాటు చేసుకునేందుకు రైసుమిల్లర్లంతా సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. నిపుణుల పరిశీలనకు అగు ఖర్చు రైసుమిల్లర్ల సంఘం భరించగలదని కూడ శ్రీ రోశయ్యగారు స్పష్టంచేశారు.

ప్రభుత్వము తలపెట్టుచున్న ఆహార కార్పొరేషన్ల విషయం ప్రస్తావించి శ్రీ రోశయ్యగారు ప్రభుత్వం ఏదో ఒకకేంద్రంలో స్టాకు నిల్వచేసి కరువు ఏర్పడినప్పుడు ఆ యా ప్రాంతాలకు పంపాలనే ఉద్దేశమే యిందులో అంతరార్థమని 10 లక్షల టన్నుల బియ్యం తమవద్ద న

సామాన్య అవసరాలకు ప్రణాళికలలో ప్రాధాన్యం

ప్రధాన మంత్రి సూచన:

తిరువనంతపురం, జనవరి 31:

పెద్ద ప్రాజెక్టులను, కీలక పరిశ్రమలను నెలకొల్పడం అవసరమేకాని సామాన్య మానవుడికి, వాని అవసరాలకు అత్యంత ప్రధానస్థానం ఇవ్వాలని ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడి ఒక సభలో మాట్లాడుతూ అన్నారు.

కేరళలో మూడురోజులు పర్యటించేందుకుగాను శ్రీ శాస్త్రి నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు.

గాంధీ స్మారకనిధి కేరళ రాష్ట్రశాఖ వారు ఈ నగరంలో రు. 4 లక్షల ఖర్చుతో నిర్మించదలచిన గాంధీభవన్‌కు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తూ పై రీతిని అన్నారు.

"బట్ట, ఇల్లు, వైద్య సౌకర్యాలు, స్కూలు లకు వినోదాలు మున్నగునవి జీవితానికి కావలసిన ప్రాథమిక అవసరాలు. వీటికి ప్రాధాన్యత ఇవ్వాలి.

"అందువల్ల వచ్చే కొద్ది సంవత్సరాల లోను సాధారణ మానవుని జీవితావసరాలను తీర్చే రీతిని ప్రణాళికలను ఏర్పాటు చేసికోవాలి" అన్నారు శ్రీ లాల్‌బహదూర్.

రాష్ట్ర గవర్నర్ శ్రీ వి. వి. గిరి సభకు అధ్యక్షతవహించారు.

విమానాశ్రయంలో ప్రధానికి గిరి స్వాగతం

నేటి మధ్యాహ్నం ఢిల్లీనుంచి ప్రధాన మంత్రి ఇక్కడికి విమానంలో వచ్చారు. ఈయన ప్రధాని అయిన తర్వాత ఇక్కడికి రావడం ఇదే ప్రథమం. ఈయన కేరళలో మూడురోజులపాటు పర్యటిస్తారు.

విమానాశ్రయంలో గవర్నర్ శ్రీ వి. వి. గిరి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. సి. అబ్రహాం, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, కాంగ్రెస్ మాజీ కార్యదర్శి శ్రీ కె. పి. మాధవన్‌నాయర్, ఇతరకాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రికి స్వాగతం ఇచ్చారు శ్రీ శాస్త్రికి అనేకులు పూలమాలలువేశారు.

గవర్నర్ సలహాదారులు శ్రీ ప్రసాద్, శ్రీ గోవిందనారాయణ్ కూడ విమానాశ్రయానికి వచ్చారు.

ప్రధానమంత్రి భారత సైనిక ప్రత్యేక విమానం "పుష్పక్"లో ఇక్కడికి సరిగా మధ్యాహ్నం 2—20 గంటలకు వచ్చారు.

విమానాశ్రయం నుండి గవర్నర్‌తో కలిసి కారులో శ్రీ శాస్త్రి రాజభవన్‌కు వెళ్లారు.

రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రచారం నిమిత్తం త్రివేంద్రం, ఎర్నాకుళం, కాలికట్‌లలో శ్రీ లాల్‌బహదూర్ ఒక్కొక్కరోజు గడుపుతారు.

ఎర్నాకుళం నుండి బుధవారంనాడు ఈయన ఢిల్లీకి తిరిగి వెడతారు.

విమానాశ్రయంలో గట్టి రక్షణ చర్యలు తీసుకున్నారు. అనుమతిపత్రం లేకుండా ప్రజల నెవ్వరినీ విమానాశ్రయంలోనికి రానీయ లేదు

విమానాశ్రయంనుంచి రాజభవన్‌కు వెళ్లే నాలుగువేపుల్ల ప్రాంతంలోను ప్రజలు రోడ్డుకు రెండువైపులా బారులుతీర్చి విలబడి ప్రధానమంత్రికి "నమస్తే"తో స్వాగతం చెప్పారు (శ్రీ శాస్త్రి చిరునవ్వుతో తమ కృతజ్ఞత వెల్లడించారు. పద్మనాభస్వామి ఆలయంవద్ద జనం మరీ ఎక్కువగా మూగారు. అనేక గృహాలపై నా, దుకాణాలపైనా కాంగ్రెస్ జండాలను ఎగురవేశారు. స్వాగతం చెప్పుతూ ఆర్చీలను ఏర్పాటు చేశారు.

ప్రధానికి ప్రత్యేక వైద్యుని నియామకం

ఎన్నికలకు, కాలికట్‌లలో పర్యటించే సమయంలో ప్రధానివెంట ఉండేందుకు ఎర్నాకుళం జిల్లాఆసుపత్రిలోని హృద్రోగ నిపుణుడు శ్రీ ఎం. సి. మాథ్యూస్‌ను కేరళ ప్రభుత్వం నియమించింది.

బుధవారం ఉదయం ప్రధాని ఈ రాష్ట్రాన్ని విడిచేవరకు ఆయనవెంట వైద్యుడు ఉంటారు

ఎర్నాకుళంకు ప్రధాని రేపు మధ్యాహ్నం చేరతారు

పద్మనాభన్ ఎన్నికల ప్రచారం

కమ్యూనిస్టులకు వోటు వేయరాదని, అయితే కాంగ్రెస్‌పార్టీ మరల అధికారంలోనికి వస్తే అవినీతి నిరోధకచట్టం సాగించడంద్వారా దేశాన్ని నాశనం చేయకుండా నిరోధించాలని ప్రసంగ రాయర్ నాయకుడు శ్రీ మన్నాథ్ పద్మనాభన్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తిరుగుబాటు కాంగ్రెస్‌వాదులు, ముస్లిం లీగ్ కలసి ఏర్పాటు చేసిన యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థుల ప్రచారాన్ని శ్రీ పద్మనాభన్ నేడు కొట్టాయంలో ప్రారంభించారు. తిరుగుబాటు కాంగ్రెస్‌వాదులు 15 మందికి ప్రజలలో మంచి పలుకుబడి ఉన్నదన్నారు.

—:o:—

శ్రీ షీలూ ఆవో

కలకత్తా, జనవరి 31: నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ షీలూఆవో గౌహతికి వెళ్లాలని ఈ ఉదయం ఎక్కిన విమానం తొంభై నిముషాల తర్వాత తిరిగి కలకత్తా దమ్‌దమ్ విమానాశ్రయానికి చేరుకుంది. గౌహతి విమానాశ్రయంలో పొగమంచు దట్టంగా ఉండడంవల్ల భారతీయ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్‌కు చెందిన అవిస్కూంట్ విమానం గౌహతినుండి తిరిగి వెనక్కు రావాల్సి వచ్చింది.

శ్రీ ఆవో, మిగతా ప్రయాణీకులు తర్వాత ఈ ఉదయం 10 గంటలకు మరొక విమానంలో వెళ్లారు.

నాల్గవ ప్రణాళిక నీటిపారుదల పథకాలు

సాంకేతిక దర్యాప్తు జరపాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 31: నాల్గవ ప్రణాళికలో చేర్చే నీటిపారుదల పథకాలు అయ్యే ఖర్చు, వినియోగం వ్యవసాయోత్పత్తి దృష్ట్యా సంయోజనాలను దృష్టిలో పెట్టుకొని సాంకేతిక అంశాలపై దర్యాప్తు జరపాలని జాతీయాభివృద్ధి మండలికి చెందిన వ్యవసాయ నీటిపారుదల ఉపసంఘం నేడు ఏకగ్రీవంగా నిర్ణయించింది.

జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం నేడిక్కడ సమావేశమై నాల్గవ ప్రణాళిక వ్యవసాయ, నీటిపారుదల, కార్యక్రమాలపై చర్చలు జరిపింది.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి, నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి సమాజాభివృద్ధి శాఖామంత్రి, ప్లానింగ్ కమిషన్ సభ్యులు, మధ్యప్రదేశ్, మైసూరు, బీహార్, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల వ్యవసాయ నీటిపారుదల శాఖామంత్రులు హాజరైనారు.

ప్రణాళికకు తుది రూపం ఇచ్చిన తరువాత లభ్యమైన వనరులను బట్టి ప్రత్యేక అంశాల ప్రాతిపదికపై మాత్రమే కొత్త పథకాలను చేర్చే విషయం పరిశీలించాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా అంగీకరించారు.

వరద నిరోధం, సముద్రపుకోత నివారణ కార్యక్రమాలను జాతీయప్రాముఖ్యం కల సమస్యలుగా భావించాలని ఈ ఉపసంఘం సిఫార్సు చేసింది.

చైనాతో బురుండీ తెగతెంపులు

పెకింగ్, జనవరి 31: బురుండీ నిన్నటి నుంచి చైనాతో సరిగ్గా రాయబార సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నట్లు, రెండు రోజుల్లోగా బురుండీ పదిలోపున్నవి చైనా రాయబార సిబ్బందికి ఉత్తర్వులు పంపినట్లు తెలుస్తోంది.

ఈ నిర్ణయం తెలియజేయడానికి ముందు బురుండీ రాజధాని బుజంబురాలోగల చైనా రాయబార కార్యాలయాన్ని సోవియటు చుట్టివేశారని తెలుస్తోంది. ఈ రాయబార సంబంధం తెగతెంపుల నిర్ణయానికి బురుండీ కొత్త ప్రధాని శ్రీ తోసస్ బామినా సంతకం చేశారు.

పదిహేను రోజుల క్రితం హత్యకాబడ్డ బురుండీ పాత ప్రధాని హత్యలో చైనా హస్తం ఉందని భావించడమే ఈ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది.

చైనా వార్తాసంస్థ తెలుపుతున్న ఈ సమాచారం ప్రకారం, చైనా రాయబార కార్యాలయం బురుండీ నిర్ణయానికి బదులుగా తన నిరసనను తెలిపినా బుజంబురాను వదిలి పోవడానికే నిశ్చయించుకుంది.

—:o:—

జోర్డాన్ ఇజ్రేల్ తగాదా

సమితి పరిశీలకుల ప్రయాణం

సమితి, (న్యూయార్కు), జనవరి 31: జోర్డాన్— ఇజ్రేల్ ప్రాంతాలలోని తీవ్ర పరిస్థితులను పరిశీలించేందుకు గాను వచ్చే వారం భారత్‌కు చెందిన శ్రీ ఇంద్రజిత్ రిఖీ వెళ్లనున్నారు.

శ్రీ రిఖీ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్‌కి మిలటరీ వ్యవహారాల ప్రధాన సలహాదారుగా ఉన్నారు. ఆయనతో పాటు జెనీవాలోని సమితి కార్యాలయం డైరక్టర్ శ్రీ స్పినెల్ కూడా వెళ్తారని శ్రీ ఉథాంట్ ప్రకటించారు.

అస్సాం-త్రిపుర నౌకా సంస్థలో కేంద్రం ఆధిపత్యం

సగం వాటాలు కొనాలని నిర్ణయం

న్యూఢిల్లీ జనవరి 31: కిలకిత్తానుండి అస్సాంకు బ్రహ్మపుత్రానదిలో నౌకాయానాలు నిర్వహిస్తున్న 'రివర్ స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్'లోని మొత్తం పెట్టుబడితో సగానికి సమానమైన షేర్లు కొనాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

తద్వారా ఈ సంస్థ వ్యవహారాలలో ముఖ్యపాత్ర వహించదలిచినట్లు అధికార ప్రకటనలో ప్రభుత్వం తెలియజేసింది.

ఆధునిక పరికరాలు లేకపోవటం చేతనూ, సంస్థ నిర్వహణలో ఖర్చు పెరిగిపోవటం చేతను గత కొద్ది సంవత్సరాలుగా ఈ సంస్థకు నష్టం వస్తోంది. ఈ సంస్థను అభివృద్ధి పర్చటానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా సంస్థ నిర్వాహకులు భారతప్రభుత్వాన్ని కోరి ఉన్నారు. ఇందుకై కొన్ని షేర్లనుకూడ ప్రభుత్వానికి అమ్మడానికి వారు సిద్ధంగా ఉన్నారు. తమ కోర్కెను మన్నించకపోతే సంస్థను మూసివేయవలసి వస్తుందని వారు తెలియజేశారు.

అస్సాం, త్రిపుర మధ్య ఈ సంస్థ కొనసాగిస్తున్న అమూల్యమైన సేవ దృష్ట్యా ఇందులో సగం షేర్లు కొని నిర్వహణ బాధ్యతను స్వీకరించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికి విదేశీ పెట్టుబడి కొనసాగుతూనే ఉంటుందని, సంస్థ డైరెక్టర్ల బోర్డులో ముగ్గురు అంగ్ల దేశస్థులు ఉంటారని తెలుస్తోంది. ఈ మేరకు ఒక ఒప్పందంపై త్వరలో సంతకాలు జరుగుతాయి.

ఈ సంస్థకు సుమారుగా 300 నౌకలు ఉన్నాయి. సంస్థ పని చేసే రెండు మార్గాల మొత్తం 2000 మైళ్ళు ఉంటుంది. దీనిలో పనిచేసేవారి సంఖ్య సుమారు 17000 మంది. సంవత్సరానికి సుమారు 6 కోట్ల రూపాయలు. సుమారు ఆరు నుండి ఆరు లక్షల టన్నులు బరువుగల సామానులను ప్రతి సంవత్సరం దీని నౌకలు కొని పోతుంటాయి.

ఇకముందుకూడ వాటాదారులుగా ఉండబోతున్న "ఎర్న్ ఆఫ్ ఇండ్-కేఫ్", ఆయన అనుచరులూ ఈ సంస్థ నిర్వహణలో తాము పూర్తి సహాయం చేయగలమని వాగ్దానం చేశారు. ఇకముందుకూడ ఈ సంస్థ అర్థిక వ్యవహారాలు "సాను మారకం" లోనే ఉంటాయి. కనుక ఇకముందు కూడ ఇది అంతర్జాతీయ పెట్టుబడి సంస్థగానే ఉంటుంది.

"సహకారం అనేది ఒక నినాదం కాదు"

అదిఅంతర్జాతీయజీవితంలో ఒకభాగమని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 31: చాలా అభివృద్ధి రంగాలలో అంతర్జాతీయ సహకారానికి భారత్ ఎలా ఋణపడిఉందో ఆ విషయాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరానికి గుర్తుగా మొన్న సాయంత్రం జరిపిన ఒక బహిరంగ సమావేశంలో వివరం చేయబడింది.

ఎంతగానో అభివృద్ధి చెందిన దేశాలవల్ల దేశంలో చాలాపెద్ద పెద్ద ప్రాజెక్టులు ఎన్నో నెలకొల్పబడినాయని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ చెప్పారు.

దేశంలోని నీటిపారుదల పద్ధతి, అణుశక్తి సంస్థలు, ఉక్కు పరిశ్రమ, ఆరోగ్య, విద్య, సాంస్కృతిక మారక కార్యక్రమాలన్ని కూడా ఏదో ఒక రకంగా, ప్రత్యక్షంగా మిత్రదేశాల సహాయంవల్లనో లేదా, సమితి దాని ఉపాంగ సంస్థలద్వారానో చేసిన సహాయం వల్లనో లాభం పొందాయని ఆమె అన్నారు. ఆర్థిక రంగంలో అంతర్జాతీయ సహకారంద్వారా దేనిని సాధించవచ్చునో తెలియజేయడానికి కీర్తిశేషులయిన నెహ్రూ అంతర్జాతీయ సహకార సంవత్సరం ద్వారా వీటిని ఉదహరించాలని కోరారు.

దేశాలు సార్వభౌమాధికారమనే పాతపద్ధతులనే అంటి పెట్టుకుని ఉన్నట్లయితే ఈ పథకాలలో కొన్ని పాల్గొనయ్యేవేకావు. రాజకీయంగా కూడా దేశాలన్నీ సన్నిహితం కావడానికి అంతర్జాతీయ సహకారం మార్గాన్నేర్పరుస్తోందని ఆమె అన్నారు.

ఇక్కడి ఐక్యరాజ్య సమితి సమాచార కేంద్రం డైరెక్టరు శ్రీ లియొనార్డ్ బెర్రీ అంతర్జాతీయ సహకారం వల్ల సాధింపబడిన పనులను గురించి వివరించారు. ప్రపంచ తంతి తపాలా యూనియన్ ఏర్పాటు వల్ల అంతర్జాతీయ సరిహద్దుల కతీతమైన ఉత్తరాల బట్వాడా, అంతర్జాతీయ కార్మిక సంస్థ సహాయం వల్ల కార్మికుల రక్షణ, ప్రపంచ ఆరోగ్య సంస్థ మందుల నాణ్యత స్థిరీకరణ, వాతావరణ సంస్థలవల్ల అభివృద్ధిచెందిన సాంకేతిక పరిజ్ఞానంవల్ల, వాతావరణంలో రావాయు మార్గాల సూచన దేశాల మధ్య పరస్పరానికి మార్గాన్ని సులువు చేయటం లాంటి పనులన్నీ సహకారంవల్ల జరిగాయని ఆయన అన్నారు.

అంతర్జాతీయ సహకారం వల్ల ప్రపంచం అంతా లాభం పొందుతుంది. అలాగే నిషేధాల వల్ల అంతా నష్టపడవుతుందని శ్రీ బెర్రీ అన్నారు.

సమితి ద్వారా ఇతర దేశాలకు ఇంతవరకు భారత్ 1,200 మంది సాంకేతికులను పంపింది; 1500 మందిని తన దేశానికి ఇతర దేశాలనుండి రప్పించుకున్నది. 1400 మంది భారతీయులకు నిదేశాలలో సమితి ఫెలోషిప్పులు లభించాయి. అలాగే విదేశీయులకు భారత్ 1000 ఫెలోషిప్పులు నిచ్చింది.

వీటన్నిటి మూలంగా తెలియవచ్చేదేమంటే అంతర్జాతీయ సహకారమనేది ఒక నినాదం కాదు. అది నేటి అంతర్జాతీయ జీవితంలో ఒక భాగం అని శ్రీ బెర్రీ అన్నారు.

దురదృష్టవశాత్తు ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులలో నడుస్తున్న ఐక్యరాజ్యసమితిని పటిష్టం చేసేందుకు ప్రపంచభద్రతకు అనుకూలంగా మార్చేందుకు అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని (ఐ. సి. వై) ఉపయోగించాలని మాజీ రాజస్థాన్ గవర్నర్ శ్రీ గురుముఖ్ నిహాల్‌సింగ్ చెప్పారు.

సమితి ఇటీవల ఎన్నో యుద్ధాలనుండి ప్రపంచాన్ని తప్పించింది. ఇప్పుడు సమితి శాంతి— పరిరక్షక ఖర్చుల సాకుతో దానిని నాశనం చేయడం తగదని ఆయన అన్నారు.

తర్వాత పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. ఎస్. పథక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిపే ఆలోచన ప్రథమంగా సమితికి శ్రీ నెహ్రూ ప్రతిపాదించారని అన్నారు.

శ్రీ కామరాజ్

త్రివేంద్రం, జనవరి 31: కేరళ ముఖ్యంతర ఎన్నికలలో పోటీ చేయాల్సిన కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితాను తయారు చేయడానికి ఇక్కడ గత మూడు రోజులుగా ఉన్న శ్రీ కామరాజ్, శ్రీ సంజీవరెడ్డి ఈ ఉదయం విమానంలో బెంగుళూరుకు వెళ్ళారు.

శ్రీ కామరాజ్ రేపు తిరిగి ఎర్నాకులానికి విమానంలో వచ్చి, రేపు మధ్యాహ్నం అక్కడికి రానున్న ప్రధానిని కలుసుకుంటారు.

హిందీ పట రాజాజీ వైఖరి

మాజీ కేంద్రమంత్రి సక్సేనా విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 31: కేంద్ర ప్రభుత్వ పునరావాసశాఖ మాజీమంత్రి శ్రీ మోహన్ లాల్ సక్సేనా, ఇటీవల తమిళనాడు హిందీ వ్యతిరేక మహాసభలో శ్రీ సి. రాజగోపాలాచారి చేసిన ప్రారంభోపన్యాసంపై వ్యాఖ్య నిస్తూ, మహాత్మాగాంధీకి ఒకప్పుడు సహచరుడు తమిళనాడులో హిందీ వ్యతిరేకోద్యమానికి నాయకత్వం వహించటం విచారకరమని అన్నారు.

సుమారు 40 ఏళ్ల క్రితం శ్రీ రాజగోపాలాచారి దక్షిణదేశంలో హిందీప్రచారాన్ని స్వయంగా సమర్థించారని కూడా శ్రీ సక్సేనా ఒక ప్రకటనలో తెలియజేశారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ప్రచురించిన హిందీ, ఇంగ్లీషు సర్టిఫికేట్ పరీక్షకు రాసిన పరీక్షలో నడుస్తున్న ఐక్యరాజ్యసమితిని పటిష్టం చేసేందుకు ప్రపంచభద్రతకు అనుకూలంగా మార్చేందుకు అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని (ఐ. సి. వై) ఉపయోగించాలని మాజీ రాజస్థాన్ గవర్నర్ శ్రీ గురుముఖ్ నిహాల్‌సింగ్ చెప్పారు.

సమితి ఇటీవల ఎన్నో యుద్ధాలనుండి ప్రపంచాన్ని తప్పించింది. ఇప్పుడు సమితి శాంతి— పరిరక్షక ఖర్చుల సాకుతో దానిని నాశనం చేయడం తగదని ఆయన అన్నారు.

తర్వాత పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. ఎస్. పథక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిపే ఆలోచన ప్రథమంగా సమితికి శ్రీ నెహ్రూ ప్రతిపాదించారని అన్నారు.

నావికులకు ప్రావిడెంట్ ఫండు

న్యూఢిల్లీ, జనవరి 31: నావికులకు ప్రావిడెంటు ఫండు సౌకర్యాలు కల్పించటానికై ఒక పథకం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో నిర్ణయించింది.

పార్లమెంటు బడ్జెటు సమావేశంలో ఈ విషయంపై శాసనాన్ని ప్రవేశపెడతారు.

భారత దేశంలో నావికులకై మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టనున్న ఈ పథకం 1964 నుండి అమలులోకి వచ్చినట్లు పరిగణిస్తారు. మొదట్లో 50,000 మంది నావికులు ఈ పథకం క్రిందికి వస్తారు.

సంయుక్త అండర్ సెక్రటరీ అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను, పార్లమెంటు ఎనిమిదవ 20 సంవత్సరాల తర్వాత తన పదవికి రాజీనామా చేసింది. శ్రీ నాసర్ తన కనిష్ఠ పుత్రుడైన అబ్దుల్ హకీమ్ (వయస్సు 10) తో కైరోలోని తన గృహానుంచి వాళ్ళింటికి బయలుదేరినప్పటి చిత్రం. (యు. పి. ఐ)

శాంతి సందేశాన్ని బొంగాయిలో పోస్ట్ చేసిన విజ్ఞప్తికి సమితి కార్యదర్శి శ్రీ ఉథాంట్ ఇచ్చిన సమాధానాన్ని పోయు కార్యదర్శి శ్రీ పిమురి పాస్కెల్ స్పినెలి, వాటికన్‌లో ఈ నెల 22 న పోప్‌తో సంతోషంగా కలుసుకున్నప్పుడు అందజేశారు. అక్కడున వెటికన్ సిటీ గ్రామీణ్ ఫ్రెంచ్ కూడా వచ్చారు. (యు. పి. ఐ)

మరణ దండన అమలు చేసే ఉద్యోగానికి దరఖాస్తులు

బాన్, జనవరి 31: పశ్చిమ జర్మనీలో మరణదండనను పునరుద్ధరించాలన్న ప్రజాకోర్కె ఎంత వరకూ దారి తీసిందంటే అప్పుడే మరణదండన నిర్వహణోద్యోగానికి 27 మంది దరఖాస్తులు పంపుకున్నారు.

పశ్చిమ జర్మనీలో మరణదండనను 1949 లో విరమించారు. (నాజీలు విచక్షణారహితంగా మరణదండనను ఉపయోగించిన అనంతరం ఇలా విరమించడం జరిగింది.)

ఈ మధ్య నసిపిల్లలు, టాక్సీ డ్రైవర్లు చాలా క్రూరంగా హత్య చేయబడుతూండడంవల్ల తిరిగి మరణదండన ప్రవేశపెట్టాలనే అభిప్రాయం ఏర్పడింది. చాలామంది ప్రముఖులుకూడా ఈ అభిప్రాయాన్ని బలపరుస్తున్నారు. ఈ విషయంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించగా, 69 శాతం స్త్రీలు, 76 శాతం పురుషులు మరణదండన తిరిగి ప్రవేశపెట్టాలన్న వాదానికి అనుకూలంగా ఉన్నట్లు తెలిసింది.

న్యాయశాఖ మంత్రికి, మరణదండన నిర్వహణ ఉద్యోగానికి దరఖాస్తు పంపుతూ, ఒక దరఖాస్తుదారుడు, "నా భార్యకుకూడా నేనిలా దరఖాస్తును పంపుతున్నట్లు తెలుసు. ఆమెకూడా అంగీకరించింది." అని వ్రాశాడు. తన "అనుభవ ప్రావీణ్యాన్ని" గురించికూడా ఆ పెద్ద మనిషి తన దరఖాస్తులో ఉదహరించాడు.

మరొక మాజీ పోలీసు దరఖాస్తును పంపుతూ తనను తాను' మానవత్వంకల ఉద్యోగి"గా వర్ణించుకున్నాడు. పైగా అయన మరణదండనను గిల్లెటిన్ సద్దతి చాలాఉత్తమమైన పద్ధతికూడా తన దరఖాస్తులో సూచించాడు.

నేటి ఏమైనప్పటికీ, మరణదండనతిరిగి ప్రవేశపెట్టబడేటట్లు కన్పించటంలేదు. (నాఫెన్)

బోర్నియోలో ఇండోనీషియా సేనల మోహరింపు

భద్రతా మండలికి మలేషియా ఫిర్యాదు

సింగపూర్, జనవరి 31:

బోర్నియోలో సుమారు 15 వేల నుంచి 20 వేల దాకా ఇండోనీషియా సేనలు మోహరించబడుతున్నాయనీ, ఈ సేనలు యింకా పెరుగుతూనే వున్నాయనీ మలేషియా, భద్రతా మండలికి తెలియజేసింది

సమితిలో ముఖ్య మలేషియా ప్రతినిధిఅయిన శ్రీ రాధాకృష్ణ రమణి ఒక లేఖ వ్రాస్తూ, ఇది వరకు 'జావా'లో ఉన్న రెండు ఇండోనీషియా 'బ్రిగేడ్'లు ఇప్పుడు బోర్నియోలో ఉన్నాయని పేర్కొన్నారు. వర్షాలు ఆగిపోయాయంతో తమ సన్నాహాలు మరింతముమ్మరంగా సాగవచ్చునని దానికిది ప్రారంభ సన్నాహమని, ఆ లేఖ పేర్కొన్నది.

సారావాక్‌లో సంఘర్షణ

కుచింగ్, జనవరి 31—సారావాక్ పక్క 60 మంది ఇండోనీషియా గెరిల్లాలకు, బ్రిటిష్ గూర్కా దళానికి జరిగిన భద్రతా సేనకు మధ్య జరిగిన సంఘర్షణలో పెక్కుమంది ఇండోనీషియా గెరిల్లాలు, భద్రతా సేనకు చెందిన ఒక సైనికుడు మృతి చెందినట్లు శత్రువులైన సైనిక వర్గాలు వార్తలు వెల్లడించాయి.

కొన్ని రోజుల నుండి మలేషియన్ బోర్నియోలో ఇండోనీషియన్ సైనికులు ఎక్కువగా కనబడుతున్నారని ఈ వర్గాలవారు చెప్పారు.

భారత పర్యటనకై సమితి అధికారి రాక

న్యూఢిల్లీ, జనవరి 31: భారత దేశంలో పర్యటనకై సమితి విద్యా శాస్త్రీయ సంఘ డైరెక్టర్ జనరల్ శ్రీ రేనే మెహ్యూ నిన్న రాత్రి న్యూఢిల్లీ చేరారు.

భారత దేశంలో యునెస్కో సహకారానికై ఏర్పాటు చేసిన జాతీయ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ కృపాల్ భారత దేశంలోని యునెస్కో ప్రధానాధికారి శ్రీ ఇస్టర్వ్యూ, విదేశాంగ శాఖాధికారులు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు.

భారత సాంస్కృతిక మండలి ఏర్పాటు చేసిన ఆజాద్ స్మారకోపన్యాసాలలో ఆయన ఫిబ్రవరి 3, 4 తేదీలలో ప్రసంగిస్తారు.

విమానాశ్రయంలో అడుగు పెట్టగానే ఆయన "సమితి విద్యా శాస్త్రీయ సంఘ తో సత్సంబంధాలున్న మహత్తర దేశాన్ని మరొక సారి సందర్శించటం నాకెంతో ముదావహంగా ఉన్నది" అని పేర్కొన్నారు.

ఆజాద్ స్మారకోపన్యాసాలు ఇవ్వటానికి తమను ఆహ్వానించటం ఒక గౌరవంగా తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

ఆయన ఈ దేశంలో ఉన్న సమయంలో భారత నాయకులను కలుసుకొని భారత దేశానికి సమితి ద్వారా వైజ్ఞానిక సంస్థానికి సంబంధించిన అంశాలను గురించి చర్చిస్తారు.

ఈ సంఘ సహాయంతో బొంబాయిలో నిర్వహింపబడుతున్న భారత సాంకేతిక సంస్థ గురించి చెబుతూ, ఆయన, ఈ సంస్థ పురోగతి తమకు ముగ్ధులను గావించిందనీ, ఆ సంస్థ సాధించిన ఫలితాలను చూచి తాము అచ్చెరువొందినట్లు తెలియజేశారు.

ఆయన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి కలుసుకొంటారు. కేంద్ర విద్యా మంత్రితోనూ, విద్యామండలితోనూ చర్చలు జరుపుతారు.

కంబోడియాకు సైనిక నిరసన

వియత్‌కాంగ్ గెరిల్లాలతో పనిచేస్తున్నట్లు ఆరోపణ

సైగాన్, జనవరి 31: దక్షిణ వియత్నాంలోని కమ్యూనిస్టు గెరిల్లాల దురాక్రమణ దుశ్చేష్టలను బహిరంగంగా కంబోడియా బలపరుస్తున్నట్లు ఆరోపిస్తూ సైగాన్ ప్రభుత్వం కంబోడియాకు తన తీవ్ర నిరసనను తెలిపింది.

రాయబారులలో కంబోడియా రాజధానిలో జరిగే ఇండో చైనా దేశాల సమావేశోత్సవాలకు కూడా తన వ్యతిరేకతను సైగాన్ ప్రభుత్వం తెలియజేసింది. ఈ సమావేశంలో లావోస్, కంబోడియా, వియత్నాంలతోపాటు, కమ్యూనిస్టు గెరిల్లా జాతీయ విమోచనా సంఘం కూడా పాల్గొనున్నది. సైగాన్ తన నిరసన పత్రంలో రానున్న ఇండో—చైనా సమావేశానికి వచ్చే ప్రతినిధులంతా వియత్నాం ప్రజల అభిమతాలను ప్రతిబింబించకపోగా కింగ్, హనోయిల మంచి లండ్ ఆదేశాలను అనుసరించి వర్తిస్తారని పేర్కొన్నది.

అంతర్జాతీయ కంట్రోల్ సంఘానికి ఒక నిరసన పంపుతూ, సైగాన్ ప్రభుత్వం సుమారు 835 ఆయుధాలు తాము పట్టుకున్నామని, ఇందులో ఎక్కువ భాగం తూర్పు జర్మనీ, రష్యా, చైనా, జెకోస్లోవేకియాలవే ఉన్నాయని వ్రాసింది.

గ్వాలియర్, జనవరి 31 25 ప్రదేశాలలో 38 మంది బందిపోట్లను 196 మంది మధ్యప్రదేశ్ పోలీసులు బందిపోట్లు— నిర్మూలన కార్యక్రమంలో పంపివేశారని ఇక్కడి లందిన అధికార సమాచారం ద్వారా తెలుస్తోంది. ఇది భిండ్ జిల్లాలో జరిగింది

ఈ జిల్లాలోనే బందిపోట్లతో సంబంధం ఉన్నట్లు అనుమానం కల 72 మందిని అరెస్టు చేశారు. మరొక తొమ్మిది మంది తమకు తామే పోలీసులకు లొంగిపోయారు

అనారోగ్యము! ఉపశమము!!

తెల్లమచ్చలు

మా ప్రశస్తి విఖ్యాతిచెందిన 'డాగ్‌సిపా' ప్రత్యేక పద్ధతులు తెల్లమచ్చలను సమూలంగా పోగొట్టుటలో 1920 సం॥ నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మా దగ్గరకు ఎవరైనా వచ్చి తమ వివరాలు తెలుపుచో ఆ పైన కన్సల్టేషన్ ఆర్డరు పంపగలము. మరిన్ని వివరాలకు వ్రాయండి.

ASHOKA TREATMENT CENTRE
P. O. Katri Sarai (Gaya)

డాక్టర్ వృత్తి చేయండి!



ఇంట్లో కూర్చొని పోస్టల్ ట్యూషనుద్వారా ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస్థనుంచి హోమియోపతిలో మూడు అత్యుత్తమైన డిగ్రీలు, ఎం. డి. పిహెచ్., ఎం.ఎస్.సి. (హోమియోపతి) గోల్డు మెడలిస్ట్ పొందండి. పేరు, డబ్బు కడింపండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కొరకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE.
WAP-89) JULLUNDUR CITY

G.G. DANDEKAR
PIONEERS
IN THE RICE PLANT MANUFACTURING...



We have been Pioneers in manufacturing Rice Plants in India and have served the Food Industry for the last 25 years, by supplying hundreds of plants throughout India and abroad. We have yet to play a major role in building of the Nation and, we are alert to our pledge.

25 YEARS IN THE SERVICE OF FOOD INDUSTRY

G.G. DANDEKAR
MACHINE WORKS LTD.
DANDEKARWADI,
BHIWANDI (Dist. Thana)

శ్రీ కాంగోలో పోరాటం

విచిత్ర వైఖరి

శిబిరాల నుంచి రెండున్నర వేల కుటుంబాల నిష్క్రమణ

న్యూఢిల్లీ, జనవరి 31: గత రెండు మాసాలలో 2500 లకు పైగా తూర్పు పాకిస్తాన్